# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 19, అక్టోబర్ 2023 | 16 పేజీలు




ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు

## నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష



2లో...

ఎన్నికలప్పుడు కనిపించే

# నాయకులతో జాగ్రత్త



- రాష్ట్ర అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మి మోసపోకండి
- అభివృద్ధి చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను గెలిపించండి
- కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్
- అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా: మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే మాత్రమే కనిపించే రాజకీయ పార్టీల నాయకులతో రాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని పద్మానగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీలు భానుప్రసాదరావు, ఎల్.రమణ, ఎమ్మెల్యేలు రసమయి, సుంకే రవిశంకర్, నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జివి రామకృష్ణ, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్పోరేటర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

2లో..

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

ఓటరు అవగాహన ర్యాలీ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండినన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, పోలింగ్‌లో పాల్గొని మన జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

2లో...

సింగరేణి కార్మికులకు

## తీపి కబురు

- లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ చెల్లింపులకు ఇసి క్లియర్
- ఈనెల 20, 22 తేదీలలో చెల్లింపులు



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటా, పండుగ అడ్వాన్స్‌ల చెల్లింపులు చేయడానికి సింగరేణి యాజమాన్యం తెలిపింది.

2లో..





# ఎన్నికలప్పుడు కనిపించే నాయకులతో జాగ్రత్త

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) మాట్లాడుతూ.. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేళ్ళలో ఎంత అభివృద్ధి జరిగింది, ఎన్ని మార్పులు వచ్చాయో ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. హిందూ, ముస్లింల మధ్య కొట్లాటలు పెట్టే సన్నాసులు కరీంనగర్‌లో ఉన్నారని వారితో ప్రజలు, ఓటర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. కమలాకర్ చేతిలో చావు దెబ్బ తిని దొంగ ఏడ్పుతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అయ్యాడని విమర్శించారు. ఎంపీ అయ్యాక కరీంనగర్‌కి ఎం చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన నాటి నుండి పార్లమెంట్ పరిధిలో ఓ బడి తేలేదు, కనీసం గుడి అయిన తేలేదన్నారు. కమలాకర్‌పై ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కరీంనగర్ నియోజకవర్గంలో అభ్యర్థులు జంకుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి హుస్నాబాద్ పారిపోయారని, బీజేపీ వాళ్ళు పోటీకి వెనుకముందు ఆడుతున్నారని అన్నారు. గంగుల మీద పోటీ అంటే పోషమ్మ గుడి ముందు పొట్టేలు కట్టేసినట్టే అని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేవుడని అంటున్న ఎంపీ బండి సంజయ్ గ్యాస్ ధర ఎంత పెరిగిందో చెప్పాలన్నారు. కేసీఆర్ అందరి నాయకుడని, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, అన్ని వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కృషి చేశారన్నారు. నిజమైన హిందువు ఎవరిని తిట్టడన్నారు. కరీంనగర్ ఎంపీ మసీదులు తవ్వుదాం అంటాడు, బొందల గడ్డలు తవ్వడానికా ఎంపీ అయిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం పునాదులు వేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య భూమిక పోషించారన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయిన బీజేపీ కిషన్ రెడ్డికి, ఓటుకు నోటు కేసులో దొరికిన క్రిమినల్ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డికి రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు లేదన్నారు. కేసీఆర్ బీమా పథకం తెస్తున్నామన్నారు. మరోసారి అధికారం ఇవ్వండి, ఆరు నెలల్లో ఎన్నికల మ్యానిఫెస్టో అమలుచేస్తామన్నారు. రూ.15 లక్షల పరిమితిలో కేసీఆర్ ఆరోగ్య రక్ష ఇస్తామన్నారు. ప్రవళిక అనే అమ్మాయి చనిపోతే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఆ అమ్మాయి తమ్మునికి ఉద్యోగం ఇస్తామన్నారు. మానేరు నీళ్లకోసం జరిగిన కొట్లాలు ఇంక కళ్లముందే ఉన్నాయని, నేడు ఆ పరిస్థితి మరిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కరీంనగర్ జిల్లా సజీవ జలధారగా మారిందని మంత్రి కేటీఆర్ అన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన అని అన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్ నాయకత్వంలో బీసీ సంక్షేమం అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. కరీంనగర్ నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గంగుల కమలాకర్‌ని ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. చదువుకునేందుకు గురుకులాలు, విదేశాలకు పోయేవాళ్ళకి కూడా అండగా ఉంటున్నామన్నారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. వరుసగా 3 సార్లు కరీంనగర్ నియోజకవర్గ గెలిపించారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నాకంటే ముందు అనేకమంది ఎమ్మెల్యేలు, మంత్రులు చేశారు. కానీ అభివృద్ధి శూన్యమన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో కోటి రూపాయలు నిధులు ఇవ్వమంటే ఇవ్వలేదని ఆరోపించారు. రూ.300 కోట్లతో కరీంనగర్ అభివృద్ధి చేశామన్నారు. హిందూ ముస్లింలు కలిసి ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపడి, అభివృద్ధి సాధించామన్నారు. ఆంధ్ర నాయకులు బీజేపీ, కరీంనగర్ ముసుగు వేసుకుని వస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కి సరితూగే నాయకుడు లేడన్నారు. ఢిల్లీ పాలకుల చేతుల్లో పెడితే రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఆగం అవుతుందన్నారు. కౌన్సిలర్ నుంచి మంత్రిగా చేసిన అన్ని పదవుల్లో ఉన్నా ప్రజల మధ్యనే ఉన్నారు. మరోసారి నియోజకవర్గ ప్రజలు గెలిపించి బలపరిస్తే, అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయత్వంలో ప్రభుత్వాన్ని మూడవసారి ఏర్పాటు చేస్తుందని గంగుల ధీమా వ్యక్తం చేశారు.



## కొండగట్టు వద్ద వాహన తనిఖీలలో నగదు పట్టివేత

**మల్యాల, ప్రభాత వార్త:** అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు దిగువ స్టేజీ వద్ద బుధవారం రాత్రి 10 గంటల సమయంలో మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పలు వాహనాలు తనిఖీ చేయగా ఈ సందర్భంగా ఎటువంటి ఆధారాలు లేకుండా కలిగిన నగదు రూ. ఒక లక్ష 21,400 పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. వాహనాల తనిఖీలో మల్యాల ఎస్ఐ కుమారస్వామి తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.మంగళవారం రాత్రి ఐడివోసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి






నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అన్నారు.సి విజిల్,సువిధ,వంటి వాటిపై విస్త్రృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అవసరమైన సామాగ్రి ముందస్తుగా సమకూర్చాలన్నారు.ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేపట్టాలని,పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకునేందుకు వాహనములు సమకూర్చాలని అన్నారు.మోడల్ కోడ్‌ను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అమలు పరచాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు.అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై రూపొందించిన స్టిక్కర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డివోలు,నరసింహ మూర్తి,రాజేశ్వర్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు తీపి కబురు

మొదటి పేజి తురువాయి..

లాభాల వాటా 32శాతం, దసరా అడ్వాన్స్ ఎన్నికల కోడ్ ఉన్నందున నిలుపుదల చేసిన సందర్భంగా టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో, ఎన్నికల సంఘంతో మాట్లాడి ఒప్పించినట్లు తెలిపారు. పే షీట్ సిద్ధం అయితే ఈ నెల 20న చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం ఒప్పుకుంది. పేషిట్ తయారు గాకుంటే ఈ నెల 21న చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం ఒప్పుకుందని తెలిపారు. దీంతోసింగరేణి సంస్థలో కార్మిక సంఘాల పోరాటం విరమించుకున్నట్లు భావిస్తున్నారు.

## ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజి తురువాయి..



బుధవారం పెద్దపల్లి ఐటిఐ కళాశాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధు మోహన్ ప్రారంభించారు. ఈ ర్యాలీ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 30న జరుగుతుందని, ఇందులో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మధు మోహన్ ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ మధు మోహన్, జిల్లా స్వీప్ ఆక్టివిటీస్ నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్, సంబంధిత అధికారులు, మహిళలు, తదితరులున్నారు.

## మార్నింగ్ వాకింగ్‌లో ప్రజలను పలకరించిన మాజీ ఎంపి పొన్నం

**- వాకింగ్‌లో ప్రజాసమస్యలను పొన్నం ముందు ఏకరువు పెట్టారు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో బుధవారం రోజున మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాకింగ్ చేస్తూ ప్రజలను పలకరించుకుంటూ సాగిపోయిన దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. మండల కేంద్రంలో ఆరంభమైన మార్నింగ్ వాకింగ్ దారికి ఇరువైపుల ఉన్న దుకాణాల యజమానులను దారిలో కనిపించిన బాటసారులు, వాహనదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వాకింగ్ సాగింది. అనంతరం సుందరగిరిలో కూడా సాగిన వాకింగ్‌లో పొన్నంను వందలాది మంది అభిమానులు ఆప్యాయంగా పలకరించి ఆప్యాయతను పంచుకున్నారు. తాము ఎదుర్కొంటున్న నిత్య సమస్యలను పొన్నం ముందు ఏకరువు పెట్టారు. సమస్యలు విన్న పొన్నం భవిష్యత్‌లో మీ కష్టాలకు తగు పరిష్కారం లభిస్తుందని అందుకు మీరంతా ఆలోచించే సమయం ఆసన్నమైందని, ఆలోచించి భవిష్యత్ నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ మీకే ఉన్నదని బాధ్యతలను గుర్తుకు చేశాడు. మీ రాతలు బాగు చేసే వ్యవస్థను మీరే ఏర్పాటుచేసుకునే సమయం దగ్గరలో ఉన్నదని, నిర్లక్ష్యం, ప్రలోభాలకు ఆశపడితే మరొక్కసారి మోసపోతామని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కంది తిరుపతిరెడ్డి, పోలు స్వప్న, చిటుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాసరి ప్రవీన్‌కుమార్, అందె సురేష్, బోయిని నరేష్, పూదరి వేణుగోపాల్, ఎండీ షాబొద్దిన్, ఎనగంధుల లక్ష్మన్, పొన్నం సంపత్, గట్టు ప్రశాంత్, గంధం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు,సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాబోయే శాసన సభ ఎలక్షన్స్‌కు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్‌ల పాత్ర చాలా కీలకమైందని జిల్లా ఎస్పీ అన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాబోవు రాష్ట్ర శాసనసభ ఎన్నికల నియమావళి,ఎన్నికలకు సంబంధించి అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ ,పర్యవేక్షణ,క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని సూచించారు.ఎన్నికల కమీషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీస్ అధికారులు ఎలక్షన్ ముందు ,ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని,ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి,సమస్యాత్మకమైన గ్రామాల్లో తరచూ సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు.రోజు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వాహ నాల తనిఖీలు నిర్వహించి నగదు,గోల్డ్,ఇతర వస్తువులను సీజ్ చేసి జిల్లా ఎన్నికల కమిటీకి అప్పగించాలని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహకులపై,గుడుంబా తయారీ దాడులపై డైనమిక్ తనిఖీలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిని బైండోవర్ చేయాలని, గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా బ్లూ కోల్ట్ సిబ్బంది,అధికారులు తరచు పర్యటిస్తూ విసిబుల్ పోలిసింగ్ అమలు చేయాలని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 22,71,446/- రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని,అదేవిధంగా 12,26,577/- రూపాయల విలువ గల 2564 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని అన్నారు.ఇంతకుముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు.చెక్‌పోస్టుల దగ్గర,ఇతర ప్రదేశాలతో తనిఖీలలో వీడియో కవరేజ్ చేయడం క్యాష్,లిక్కర్ ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్‌లైన్స్ ప్రకారం సంబంధిత అధికారులు అనుసరించాల్సిన విధి విధానాలపై తగు సూచనలు చేశారు.ఎన్నికల కోడ్ సమయంల ర్యాలీలు,మీటింగ్‌లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులపై పలు సూచనలు చేశారు.ఎన్నికల సమయం కావున వీవిపిలు ఎక్కువగా జిల్లాకు వస్తారు బందోబస్తుకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు.ఎలక్షన్‌కు సంబంధించి నమోదు చేసే కేసులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన అవగాహనతో కేసులను నమోదు చేయాలని సూచించారు.ప్రచార వాహనాలకు,ఎన్నికల ర్యాలీలకు,సభలకు అనుమతులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.లాంగ్ పెండింగ్ లో ఉన్న ఎన్‌బిడబ్ల్యూఎస్ ను త్వరగా సర్వ్ చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్ రావు,భీంరావ్, డిఎస్పీలు, రవీంద్రకుమార్,వెంకటస్వామి,రవీంద్రరెడ్డి,సురేష్ ,డివి రంగారెడ్డి,ఎస్బీ,సిసిఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు,సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### వాహనాల తనిఖీలో రూ. 1,01,200 పట్టివేత

**-ఎస్సై రామగిరి**

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల వద్ద రామగిరి ఎస్సై ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎన్నికల కోడ్ ప్రకారం ఎటువంటి ఆధారాలు లేకుండా సిరిసిల్ల జిల్లా,ధర్మారం కోనరావుపేట మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర పరిమితికి మించి 1,01,200 రూపాయల నగదు సరైన ధ్రువ పత్రాలు లేకుండా తీసుకొని పోవుచుండగా వాటిని జప్తు చేయడం జరిగిందని రామగిరి ఎస్సై రవి ప్రసాద్ తెలిపారు.తర్వాత అట్టి రూపాయలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపడం జరిగిందన్నారు.ఎన్నికల నియామవళి ఉల్లంఘించిన వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### సిఎం కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష

**- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

ముత్తారం, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్షని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి నుంచి సుమారు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో యూత్ అధ్యక్షులు మంథనికుమార్, మాజీ సర్పంచ్ తీర్థాల లక్ష్మయ్య, బండారి సుధాకర్, జక్కుల సదయ్యలు ఉన్నారు. ఈ సందర్భంగా వారికి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని, మరింత అభివృద్ధి సాధించాలంటే మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజలు మరోసారి సిఎం కెసిఆర్‌ను ఆశీర్వదించి, మూడవ సారి ముఖ్యమంత్రి చేయాలని, మంథనిలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దినేష్, వేల్పుల శ్రీశైలం, ఉగ్గె

### మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ కన్వీనర్ చొప్పదండి బుచ్చి లింగయ్య ఆధ్వర్యంలో మండల కో ఆర్డినేటర్ బండారి సంతోష్ అధ్యక్షతన గ్రామంలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు పెద్ద మనుషులు,ప్రజలను కలవడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు గురించి వారికి వివరించడం జరిగింది.ఈ వచ్చే ఎన్నికల్లో మంత్రి ఈశ్వర్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కె.సత్యనారాయణరెడ్డి,మండల బిఆర్ఎస్ కో ఆర్డినేటర్లు గౌరి చిరంజీవి,లింగంపెల్లి లక్ష్మణ్,సొల్లు రాజేష్,ప్రభంజనం యూత్ కో ఆర్డినేటర్ అంతర్పుల సాయి,విద్యార్థి కో ఆర్డినేటర్ జాడి లక్ష్మణ్ పాల్గొన్నారు.

### చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో రూ.97వేల నగదు స్వాధీనం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఎలక్షన్ కోడ్‌లో భాగంగా మండలంలోని ఓబులాపూర్ చెక్‌పోస్ట్ వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఎటువంటి రసీదులు లేకుండా రూ.50వేల కంటె ఎక్కువ నగదును తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను మల్లాపూర్ ఎస్సై ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేసి వారి నుండి రూ.97వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి నగదును ఎఫ్ఎస్‌టింకు అప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్‌లో భాగంగా ఎటువంటి రసీదు లేకుండా భారీ మొత్తంలో నగదును రవాణా చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ ఎస్టీపీసీ మహిళా అధ్యక్షురాలి చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ ఎస్టీపీసీ పట్టణ మహిళా అధ్యక్షురాలు తూం పద్మ కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో ఇమడ లేక బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన సందర్భంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజక వర్గ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌తోనే సాధ్యమని భావించి, పార్టీలో చేరినట్లు తెలిపారు. మక్కాన్‌సింగ్ గెలుపు కోసం అహర్నిశలు పని చేస్తానని, అఖండ మెజారిటీతో ఆయనను గెలిపించేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని గ్రామస్థుల ఆందోళన

**మల్యాల, ప్రభాత వార్త:**

కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని రాజారం వద్ద గ్రామస్థులు బుధవారం జగిత్యాల మున్సిపల్ కు చెందిన చెత్త డంపింగ్ వాహనాలు అడ్డుకుని తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగిత్యాల మున్సిపల్ కు చెందిన డంపింగ్ యార్డ్ రాజారం, నర్సింగాపూర్ శివారులోని ప్రాంతంలో ఏర్పాటు చేయగా డం పింగ్ ప్రాంతంలో నిప్పంటించడం వల్ల వస్తున్న పొగ, దుర్వాసన వల్ల రాజారాం, నర్సింగాపూర్ దారూర్, టిఆర్ నగర్, సూకపల్లి, అర్బన్ కాలనీకి చెందిన వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఈ విషయమే ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని ఆగ్రహించిన ప్రజలు రాజారాం వద్ద జగిత్యాల నుండి బయలుదేరిన మున్సిపల్ చెత్త వ్యక్తుల ట్రాక్టర్లను నిలిపివేసి ఆందోళన చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే పొగతో పాటు వాసనను భరించలేక పోతున్నామని ఇక్కడి నుండి యార్డును తరలించాలని వారు కోరారు. కాగా విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ రాజారామ్ కి చేరుకుని గుర్తు తెలియని వ్యక్తుల నిప్పంటించడం వల్ల సమస్య వచ్చిందని వారిపై నిఘా ఉంచామని ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులు ఆందోళన విరమించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ నిర్వాహణ పై శ్రద్ధ వహించాలని సర్పంచ్ ఎడపల్లి సుగుణ అశోక్, ఉప సర్పంచ్ పిట్టల శ్రీనివాస్ కోరారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న మేయర్ ?

**- తారు మారు కానున్న రామగుండం రాజకీయాలు**

**- ఎంపీ టికెట్ ఎర వేస్తున్న వైనం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం రాజకీయాలు తారు మారు కానున్నాయా అని అనిపిస్తుంది. ఒక వేళ అనుకున్న స్కెచ్ అనుకున్నట్లు జరిగితే నిజంగా నూటికి నూరు శాతం తారు మారు అయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీలోకి పోయే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇస్తామని ఎరగా వేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదంతా అత్యంత గోప్యంగా జరుగుతున్నట్లు వినికిడి. నిజానికి పెద్దపల్లి పార్లమెంట్‌కు స్థానికంగా అర్హత గల అభ్యర్థులు అరుదుగా ఉన్నట్లు భావిస్తున్నారు. అంటే ఆర్థిక స్తోమత కూడా ఉండాలని ఇక్కడి నాయకులు చర్చించుకుంటున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్థానం కూడా ఒక ప్రత్యేక అర్హతగా భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కొంత వరకు ప్రాథమికంగా చర్చలు జరిగాయని, మరోసారి రెండు, మూడు రోజులలో తుది దఫాలుగా చర్చలు జరిగిన తరువాత ఇక పార్టీ తీర్థం కూడా పుచ్చుకోవడమే తరువాయి కార్యక్రమం అన్న వార్తలు అందుతున్నాయి.



# పలు కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల, మాస్ట్రో జూనియర్ కళాశాల, పీఆర్బీయం జూనియర్ కళాశాల, రామకృష్ణ జూనియర్, పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తువులు ధరించి నృత్యాలు చేశారు. అన్ని రకాల పువ్వులతో బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి పుర వీధుల గుండా ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్యార్థులు ఆటపాటలాడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మాస్ట్రో కళాశాలలో బతుకమ్మ వేడుకలను స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ మాధురి ప్రారంభించి, బతుకమ్మ ఆటలాడారు. ఈ కార్యక్రమాల్లో పలు కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్స్ కొప్పుల శ్వేత, శేఖర్‌రెడ్డి, యాద రామకృష్ణ, హరిప్రియ అంజయ్యగౌడ్, బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, సకినాల రాజు, పోతని ప్రవీణ్‌కుమార్, పోతని నవీన్‌కుమార్, ఆకుల రాజేష్, అధ్యాపకులు రమ్య, అనురాధ, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడకలను స్థానిక బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు సనావొద్దీన్, గంగాధర్, వినోద్, నాగరాజు, ఆనంద్, అస్లాం, ఆమేర్, అర్ఫాత్‌లు పాల్గొన్నారు.

## మాదిగల యుద్ధ భేరి పోస్టర్ల ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని, డప్పు చప్పుళ్ల కళాకారులకు రూ.4వేల పెన్షన్ ప్రకటించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల యుద్ధ భేరి మహాసభ విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు పెర్క నవీన్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోంఢ్ర నాగరాజు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మహాసభ పోస్టర్లు ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రతి దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని, తెలంగాణ ప్రభుత్వ సంస్థలలో మిగిలిన ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సభ ద్వారా డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కనుకుంట్ల సాయి కుమార్, రేగుల రాజేశం, దినేష్, విక్రం తదితరులున్నారు

## మాస్ పోరాటానికి సంఘీభావం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహానీయుల ఆశయ సాధన సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం గురించి చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలుపుతున్నట్లు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు నల్లాల కనకరాజు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ దళితులకు అధికారుల నుంచి జరుగుతున్న అవమానాన్ని కనకరాజు ఖండించారు. 2019 నుంచి పెద్దపల్లిలో అంబేద్కర్ భవనం గురించి బొంకూరి కైలాసం ఒంటరి పోరాటం చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ భవనం సాధించే వరకు చేసే పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమావేశంలో మాజీ సర్పంచ్ కెఆర్ కొమురయ్య, పర్క రాజేశం, మాచర్ల సమ్మయ్య, కోనాటి రాజ కొమురయ్య, ఖండే కరుణాకర్, మాస్ పట్టణ అధ్యక్షుడు అల్వాల శంకర్, ఈదునూరి శ్రీనివాస్, దాసరి కిషన్, గాలి ప్రభాకర్, కనకం శంకర్, కారంగుల శ్రీనివాస్, కారంగుల నరేష్, దాసరి అశోక్, ఆరెపల్లి క్రాంతి కుమార్, ప్రశాంత్, రమేష్ తదితరులున్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**


కడెం, ప్రభాతవార్త :

కడెం మండల కేంద్రంలో బుధవారం రోజున నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని ధర్మాజిపేటలో ప్రైమర్ స్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి డాక్టర్లు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు.

# కోరుట్ల వార్త

## శేష వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణం లోని శ్రీవేంకటేశ్వ రాలయంలో, స్థానిక అష్టలక్ష్మీ ఆలయంలో స్వామి వారు శేష వాహనాలపై ఊరేగారు. స్వామి వారు రథ యాత్రకు పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పుర వీధుల గుండా మం గళహారతులతో ఘన స్వాగ తం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బీర్నంది నరసింహా చారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ నిర్వాహకులు ఎలిశెట్టి భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సహచట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



ప్రభుత్వ కారా ్యలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు, అధికారులు నిర్వహించే బాధ్యతల ఫోన్ నెంబర్స్ ప్రజలకు కనబడే విధంగా ఏర్పాటు చేయాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ మండల ఇంచార్జి తాలుకా మల్లేష్ తెలిపారు. మండల కేంద్రంలో డిప్యూ టీ తహశీల్దార్ వినతిపత్రం అందజేసిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొం దించి ప్రభుత్వ పాలన విధివిధా నాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సహచట్టం సూచిక బోర్డులు లేనందున దరఖాస్తు దారులు ఏ విధంగా దరఖాస్తులు చేయాలో తెలియక ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు.

## వెంకట్రావ్ అంతిమయాత్రలో జువ్వాడి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు రాచమడుగు వెంకట్రావ్ మంగళవారం అనారోగ ్యంతో మృతి చెందారు. కాగా ఆయన అంతిమ యాత్రలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం మొరపెల్లి గ్రామంలో శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,రైతుబంధు జిల్లాసభ్యులు కట్ట రాజేంధర్,నాయకులు కమలా కర్‌రావు,గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, యూత్ నాయకు తిరుపతిరెడ్డి, వెంకటేష్, నరేష్‌గౌడ్, అనిల్,దేవయ్య,పోతుగంటి శ్రీను, నారాయణ, శరత్,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హాయంలోనే గంభీరావుపేట మండల అభివృద్ధి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ హాయంలోనే జరిగిన అభివృద్ధి తప్ప గంభీరావుపేట మండలంలో తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు మహ్మద్ హమీద్ ఆరోపించారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. 9వ ప్యాకేజీ కింద బట్టల చెరువు రిజర్వాయర్ పూర్తికాలేదు కాని, 10,11వ ప్యాకేజీ కింద రంగనా యకసాగర్, మల్లన్నసాగర్‌లు పూర్తయ్యా యని ఇందుకు నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హాయంలోనే మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరయిందని, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పెద్దమ్మ స్టేజీ నుండి లింగన్నపేట వరకు డబుల్ రోడ్డు మంజురు చేశారని అది నాయకులకు కనిపించకపోవడం విచారకరమన్నారు. 30 పడుకల ఆస్పత్రి మంజూరయిందని చెప్పడమే కాని, పూర్తి స్థాయి సిబ్బంది, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయా ప్రజల సమక్షంలో బహిరంగ విచారణకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమని సవాలు చేశారు. మిషన్ భగిరధ నీళ్ల ఎంత మందికి వస్తున్నాయో చెప్పాలన్నారు. బీసీ వసతి గృహం ఏర్పాటు చేయాలని పలుమార్లు విన్నవించిన ప్రాంత నాయకులు, అధికారుల నుండి ఇప్పటీవరకు స్పందనలేదని విమర్శించారు. తొమ్మిది సంవత్సరాలలో అభివృద్ధి పనులు గుర్తురానిది, ఎన్నికలు వస్తున్నాయని శంకుస్థాపనలు చేశారని ఎద్దేవ చేశారు. సమావేశంలో ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు పాపగారి రాజుగౌడ్, మూల రామచంద్రారెడ్డి, పంతం సురేష్, గుర్రం రాజుగౌడ్, ప్రభాకర్, గుడికాడి కుమార్, ఏదుల్, జంగం రాజులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్న

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



శ్రీభక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో సొంత నివాసం లేని నిరుపేద కుటుంబానికి చెందిన వేముల రాజు (42) దహన సంస్కారాలకు ఆర్థిక సహాయంగా రూ.5 వేలు,నిత్యావసర సరుకులు,12 రోజులు సరిపడా సామాను బుధవారం అందించారు.ఈ సేవా కార్యక్రమంలో సీనియర్ సిటిజన్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు అలిశెట్టి ఈశ్వరయ్య చేతుల మీదుగా అందించారు.శ్రీభక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు జోగ మల్లేశం,వేముల శంకర్,తదితరులు ఉన్నారు.

# బిజెపి పట్టణ ఉపాధ్యాక్షులుగా రాజేంధర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బిజెపి పార్టీ జగిత్యాల పట్టణ ఉపాధ్యాక్షులుగా గాదాసు రాజేంధర్‌ను నియమిస్తూ పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో అనీల్ ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజేంధర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపుకోసం నిరంతరంగా శ్రమిస్తానన్నారు.అలాగే బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన ఎంపి ధర్మపురి అరవింద్,జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి,పట్టణ అధ్యక్షులు అనీల్‌కు రాజేంధర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి ఆముద రాజు,కార్యకర్తలు ఉన్నారు.

# ఎన్ఎస్‌విలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రముఖ విద్యాసంస్థ ఎన్ఎస్‌వి జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.బతుకమ్మ వేడుకను పురస్కరించుకొని ముస్తాబైన కళాశాల విద్యార్థినులు తీర్చి దిద్దిన బతుకమ్మను కీర్తిస్తూ పాడిన పాటలతో ఆ కళాశాల ప్రాంతం ఆహ్లాదంతో నిండిపోయింది.బతుకమ్మను పురస్కరించుకొని పలువురు విద్యార్థినిలు మహిషాసురమర్థిని,నవదుర్గా మాతల వేశదారణలు ఆహుతులను, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆర్కే,ఎన్ఎస్వీ కళాశాలల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి అద్దం పడుతున్న బతుకమ్మ వేడుకను అన్ని కళాశాలలో ఘనంగా జరుపుకొంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్,పలువురు ప్రిన్సిపల్స్ అధ్యాపకులు, విద్యార్థినులు,పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమార్చన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలో దుర్గాదేవి ఉత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారి సమక్షంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామపురోహితులు రాచర్ల పార్థసారధిశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు అమ్మవారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో దుర్గాదేవి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పూజల అనంతరం అన్నధాక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలలో పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



# కూష్మాండ అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గ అమ్మవారు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు బుధవారం అమ్మవారు కూష్మాండ అవతారంలో మహిళ భక్తులచే కర్పూర హారతులతో విశేష పూజలందుకొన్న కనకదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉదయం నిత్య పూజ,నక్షత్ర హారతి అనంతరం మాతలచే పాంచషోపత్ పారాయణం అభిషేకం భవాని మాతలు,దీక్షపరులు,భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.సాయంత్రం అమ్మవారికి శాఖాంబరి అవతారంలో భాగంగా వివిధ రకాల కూరగాయాలతో అలంకరించిన అనంతరం సప్త హారతులతో కనకదుర్గా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అనంతరం భక్తులు బిక్ష అన్నప్రసాదం స్వీకరించినట్లు కనకదుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు అడ్లూరి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజు గొల్లపల్లి మండల కేంద్రంలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్షణ్ కుమార్.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,సర్పంచ్ చిర్ర గంగాధర్,కాంగ్రెస్ నాయకులు గురజాల బుచ్చిరెడ్డి,కచ్చు మల్లయ్య,ఎల్లాల లింగారెడ్డి,పడాల సత్తన్న, ఉపసర్పంచ్ కొండా వెంకటేష్‌గౌడ్,కాసారపు ప్రవీణ్‌గౌడ్,టౌన్ అధ్యక్షులు నేరళ్ల మహేష్,తడగొండ విజయ్,యూత్ కాంగ్రెస్ నాయకులు సంకటి శేఖర్‌యాదవ్,ఓర్స విజయ్,నల్ల విక్రమ్‌రెడ్డి,బుసర్తి రాకేష్,నరేష్, నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీరా జిమ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురిలోని వీరా జిమ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకల్ని నిర్వహించారు.యువకులందరూ ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో గత 14 ఏళ్ల క్రితం వీరా జిమ్‌ను ఏర్పాటు చేశారు.ప్రతిరోజు స్థానిక యువకులు,ఉద్యోగులు,వ్యాపారస్తులు,జిమ్‌కు వెళ్తున్నవారు వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ఉదయం కొందరు జిమ్‌సెంటర్ నుండి పశువుల పాపన్న గుట్ట వద్దకు వెళ్లి నడుచుకుంటూ గుట్టపైకి ఎక్కారు.గుట్టపైన కాసేపు ధ్యానం చేసి తిరిగి జిమ్ కేంద్రానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు పోతంశెట్టి నరేష్ మాట్లాడుతూ తమ ఫిట్నెస్‌ను పరీక్షించుకోవడం కోసం గుట్ట పైకి నడుచుకుంటూ వెళ్లిరావడం జరిగిందని అన్నారు.యుక్త వయస్సులోనే ఆరోగ్యంపై శ్రద్ద వహిస్తే వృద్యాప్యంలో ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు.

# వైభవంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రోత్సవాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల కేంద్రాలతో పాటు ఆయా మండలాలలోని గ్రామాల్లో దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కాగా పట్టణంలో ఏర్పాటు చేసిన మార్కండేయ, శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయం, మున్నూరు కాపు సంఘం, గంగపుత్ర సంఘం, కోదండ రామాలయం, పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి మండపాలలో బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండపాలలో మహిళ భక్తులు కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే భక్తులు, దీక్షపరులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. కాగా పలు మండపాల వద్ద రాత్రి వేళలలో భజన కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకుంటున్నారు. అయా దేవి మండపాల వద్ద ఆయా పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ మండప నిర్వాహకులు,

## జడ్‌పిహెచ్ఎస్ 1990 - 1991 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద ఓదెల జడ్‌పిహెచ్ఎస్ 1990 - 1991 పదవ తరగతి చదివిన విద్యార్థులు బుధవారం ఓదెల మల్లన్న సన్నిధిలో స్వామివారిని దర్శించుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురువులు బొంగోని లింగమూర్తి, నాగభూషణ చారి, మల్లయ్య లు పాల్గొన్నారు. ఈ ఆత్మీయుల సమ్మేళనానికి పచిమట్ల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. తోటి విద్యార్థులు మాట్లాడుతూ... వారి బాగోగులు తెలుపుతూ గురువుల బోధన వలన ఇంత ప్రయోజకులం అయ్యామని అలాగే విద్యాభ్యాస సమయంలో వారి వారి జ్ఞాపకాలను తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా గురువులు మాట్లాడుతూ.... విద్యాభ్యాస సమయంలో ఎన్నో అటుపోట్లు ఎదురవుతాయని వాటిని విద్యార్థులు గమనించాలని, మా బోధన వలన ఇంత ప్రయోజకులు అయినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీరు ఒక్కరికి ఒకరు అప్యాయంగా పలకరించుకోవడం మంచి స్నేహితులుగా ఉండడం నీతో పాటు మా కూడా



సంతోషకరంగా ఉందని వారన్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి జ్ఞాపకంగా గురువులను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా తాత్కాలిక సంఘ అధ్యక్షుడి నియమకం సరికాదు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని మున్నూరు కాపు ఆమ్ సంగం తాత్కాలిక సంఘం అధ్యక్షుడిగా ఒకరిని నియమించడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో ఏకపక్షంగా అధ్యక్షుడిని నియమించడం తగదని అవసరమైతే ఎన్నికలు నిర్వహించి కుల సభ్యుల అభిప్రాయం తెలుసుకోవాలని మున్నూరు కాపు సంఘ సభ్యులు బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ఇట్టి ఏకపక్ష నియమకం చెల్లదని కుల సంఘాల సభ్యుల అభిప్రాయం ముందుగా తీసుకుని ప్రకటించాలని లేని పక్షంలో ఎన్నికలు నిర్వహించాలే తప్ప కుల సంఘ సభ్యుల అభిప్రాయం లేకుండా ఏలాంటి నిర్ణయం తీసుకోరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు జెట్టి లక్ష్మణ్, దామకొండ రమేష్, లోలపు అనిల్, బొడ్ల గౌతమ్, బొడ్ల నరేష్, బొడ్ల ఆనంద్, జెట్టి నరేందర్, ఆరిగెల శేఖర్, నాగుల సతీష్, తోట మధు, జెట్టి ప్రదీప్, ఆర్మూర్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చింతల చెరువు రిజర్వాయర్‌కు నీటి విడుదల

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం శుక్రవారంపేట చింతల చెరువు రిజర్వాయర్‌కు బుధవారం నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్‌లో నీరు లేకపోవడంతో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్న క్రమంలో ప్రజలు, రైతుల విజ్ఞప్తి మేరకు పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో అధికారులు చింతల చెరువు రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేశారు. కాగా ఈ నీటి విడుదల ప్రక్రియను రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి, వార్డు సభ్యులు కురాకుల సంపత్, రైతులు ఎస్‌డి.నబీ, రషీద్, సారయ్య, శంకర్‌లు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిని విడుదల చేయడం పట్ల ఆయా కట్టు సాగు రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నీటిని విడుదల చేయించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సూర సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కేశోరాం సిమెంట్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, జిడి నగర్ సర్పంచ్ సూర సమ్మయ్య ఆధ్వర్యంలో మండలంలోని బామ్లానాయక్ తండాకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడం మూలంగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నాయకత్వాన్ని మరింత బలపరిచేందుకు సూర సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపు కోసం తాము కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉమ్మడి కన్నాల మాజీ సర్పంచ్ ఇస్లావత్ లాల్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ బామ్లానాయక్ తండా అధ్యక్షులు బదావత్ అంజి నాయక్, ఉపాధ్యక్షులు బదావత్ రాజు నాయక్, యూత్ అధ్యక్షులు సమ్మయ్య, ఇతర నాయకులు రాజు, కో ఆప్షన్ సభ్యులు దరావత్ వసీరాం తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



## చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌కు ఇఫ్టు లేఖలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారికి తక్షణమే లాభాల వాటాను, దసరా అడ్వాన్స్‌ను కార్మికులకు చెల్లించడానికి అభ్యంతరం లేదంటూ ప్రకటన చేయాలని, రెండు వందల లేఖలను కార్మికులు పోస్టు ద్వారా హైదరాబాద్ అడ్రస్‌కు పంపారు. బుధవారం ఆర్జీ 2లోని ఓసిపి 3లో ఈ లేఖలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ప్రకటించక ముందే సింగరేణిలో లాభాల వాటా, దసరా అడ్వాన్స్‌ను ప్రకటించినందుకు తమరికి అభ్యంతరం లేదని ఒక ప్రకటన విడుదల చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌ను ఆయన కోరారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న ఏ రాష్ట్రంలో లేని నిబంధనలు తెలంగాణలో ఎందుకు అనధికారికంగా అమలవుతున్నాయో కార్మిక వర్గం గ్రహించాలని అన్నారు. రేపు రానున్న ఈ డబ్బులపై గంపెడంత ఆశతో కార్మిక వర్గం ఉందని అన్నారు. ఈ నిలుపుదల ప్రకటన ద్వారా కార్మికులు ఆందోళనలకు గురవుతున్నారని అన్నారు. ఇవే కాకుండా అంతకు ముందు లేఖలో పేర్కొన్న అంశాలను కార్మికులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు స్వచ్ఛందంగానే పెద్ద ఎత్తున హాజరై లేఖలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఈపి ఆపరేటర్లు, టెక్నీషియన్లు, ట్రిప్ మెన్స్, మానిటర్స్, జనరల్ మజ్దూర్‌లు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంక్ ప్రమాద భీమా చెక్కు అందజేసిన తహసీల్దార్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మెట్‌పల్లి బ్రాంచ్ గాయత్రి బ్యాంక్ ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడైన డబ్బా గ్రామానికి చెందిన బైండ్ల వినీత్ కొన్ని నెలల క్రితం కీర్తి ఫంక్షన్ హాల్ ముందర విద్యుత్ షాక్‌తో మృతి చెందగా గాయత్రి నిర్భయ సేవింగ్ రూ. ఒకలక్ష రూ.ల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్గి ఉన్న తరుణంలో అట్టి చెక్కును మృతుడి నామిని అయిన తల్లి బైండ్ల రాజ్యలక్ష్మికి తహసీల్దార్ పి.ప్రసాద్ బుధవారం అందజేశారు. ఈ మేరకు తహసీల్దార్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం ప్రతి ఖాతాదారులకు ఇది వర్తింపజేయడం చాలా మంచి పాలసీ అని తెలిపారు. ఇటువంటి గాయత్రి బ్యాంక్ సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కేశ శివకుమార్, అసిస్టెంట్ మేనేజర్ శశిధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## కులాలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కులాలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖనిలోని రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో బెస్త కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడంతో గోదావరి నది నిండుకుండలా మారిందని, దీంతో మత్స్య సంపద పెరిగి గంగపుత్ర కులస్తుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. కాగా బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉంటామని బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను రామగుండం నుంచి గెలిపిస్తామని ఈ సందర్భంగా బెస్త కులస్తులు తీర్మాణం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రాసకట్ల సాంబమూర్తి, బంగారి రాజయ్య, జీడుల సురేష్, చింతల రవీందర్, అర్కుటి మల్లయ్య, అముగుల సదానందం, రామకృష్ణ, కిరణ్, సారంగపాణి, అర్కుటి తిరుపతి, ఎల్లయ్య, జీడుల శంకర్, రవీందర్, లక్ష్మి, సుజాత, స్వప్న తదితరులున్నారు.

## అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించండి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ని మరో సారి గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు బిఆర్ఎస్ యువనాయకులు దాసరి ప్రశాంత్‌రెడ్డి కోరారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ పార్టీనీ కారు గుర్తుకు ఓటు చేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతు న్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని గుర్తించాల న్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్, జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, సర్పంచ్ బండ రవీందర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు నూనెటి కుమార్‌యాదవ్, ధర్మల రవి, బండ రాజు, బండ లక్ష్మణ్, బండ యుగేంద ర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, గురియాల దేవేందర్‌రెడ్డి, నర్సింహా రెడ్డి, మల్లేష్, గణపతి రెడ్డి, నర్సింహారెడ్డి, స్వామి రెడ్డి, బండ రాజు, పల్నాటి మోహన్‌రెడ్డి, లింగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మహేష్, రాజు, రాకేష్, సుధాకర్‌రెడ్డి, లింగారెడ్డి, భూమ్‌రెడ్డి, సదశివారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అంటూ హస్తం బాటపట్టిన మండల బిఆర్ఎస్, బిజెపి నాయకులు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాల్వశ్రీరాంపూర్ మండల బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకుల బుధవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజ్జన్న నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారిలో గంగారం గ్రామానికి చెందిన మేడి తిరుపతిగౌడ్(ఉపసర్పచ్), మేడి శ్రీనివాస్‌గౌడ్(రైతు సమన్వయ సమితి సభ్యులు), మేడి సదానందం, మేడి సతీష్, రవి పెగడపల్లి గ్రామానికిచెందిన చలిగంటి లలిత రాంచంద్రం(మాజీ ఎంపిటిసి), చలిగంటి యాద గిరి, సతీష్, నరహరి, కాల్వశ్రీరాంపూర్ కి చెందిన, మీర్జంపేట గ్రామానికి చెందిన ఉయ్యాల రాకేష్, ఉయ్యాల సుమన్, ఉయ్యాల వంశీ, ఉయ్యాల మహేష్, కొడిగెల సురేష్, తిప్పని సతీష్, సాయికుమార్, ప్రవీణ్, బత్తిని రాజు వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా జనవేణ సదయ్య, మండల మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్యగౌడ్, ఆరెళ్ల రమేష్, మేడి అశోక్, కాలువ



వేమారెడ్డి, బద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్స

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో ఇపి ఆపరేటర్‌గా పని చేస్తున్న వేగోలం శ్రీనివాస్ తండ్రి వేగోలం సత్తయ్య గత మూడు సంవత్స రాల నుంచి కుడి చెయ్యి వద్ద గడ్డతో ఇబ్బంది పడుతున్నాడు. గత ఆరు నెలల క్రితం విపరీతంగా బాధ పడుతూ ఏరియా ఆసుపత్రి డాక్టర్లను సంప్రదించారు. దీంతో వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. పేషంట్‌కు ఇతర ప్రాబ్లమ్స్ కిడ్నీ వ్యాధి, రక్తహీనత, రక్తపోటు, వృద్ధాప్యం ఉన్నప్పటికీ రిస్క్‌తో కూడిన చికిత్స అవసరమని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆసుపత్రి డివైసిఎంఒ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో సత్తయ్యకు ఆపరేషన్ చేసి గడ్డ తీసేశారు. కాగా ఈ చికిత్సలో డాక్టర్లు సందీప్, విక్రమ్, కాళేశ్వర్ రావు, అంబిక, మద్దిలేటి, వినోద్, స్టాఫ్ ఫాతిమా మేరీ, విద్యా రాణి, ఆరిఫ్ పాల్గొన్నారు. ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా పేషంట్, ఆయన కుటుంబ సభ్యులు వైద్యులకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి డైరెక్టర్ (పా)కు పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం నాయక్ తండ్రి సునావత్ హున్యా నాయక్ ఆదివారం పరమపదించారు. మహబూబ్‌నగర్ జిల్లా తిరుమల గిరి గ్రామంలో బుధవారం నాడు బలరాం నాయక్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు పరామర్శించారు. ముందుగా సునావత్ హున్యా నాయక్ చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పరామర్శించిన వారిలో నాయకులు మైస రాజేష్, బొంకూరి మధు, అడకపురం చంద్రమౌళి, ఇరుగురాల కృష్ణయ్య, ఆకునూరి బాల అంకూస్ తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## మున్సిపల్ కమిషనర్‌గా అన్సారి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా అన్సారి అదనపు బాధ్యతలను బుధవారం స్వీకరించారు. సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్య తలు నిర్వహిస్తున్న మహమ్మద్ అయాజ్ అనారోగ్య కారణాలతో రెండు నెలలు వైద్య సెలువులు పెట్టడంతో మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలను జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి అన్సార్‌కి అప్పగించారు. గతంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించినందున టౌన్ ప్లానింగ్ అధికారి, గ్రామీణా ప్రణాళిక అధికారిగా విటిడిఎ సెక్రటరీగా అన్సార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వేములవాడ కమిషనర్‌గా ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు.

## బిజెపి నేతల సమావేశం

జూలపల్లి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రం బిఆర్ఎస్ అక్రమంగా ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని ప్రయత్నిస్తుందని అన్నారు. రైతులను నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో పార్టీకి ఓటు వేయకుండా గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కునుకుంట్ల రవీందర్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు కంకణాల జ్యోతిబసు, ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము ఐలయ్య, రాజమల్లు, గుడిపాటి సంతోష్‌రెడ్డి, సంకెళ్ల నరసయ్య, సంఘసాని వెంకట్‌రెడ్డి, కొప్పుల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భాజాపాలో చేరిన సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి బిజెపిలో చేరారు. బుధవారం నాడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం లాంఛన ప్రాయంగా జరిగింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సంధ్యారాణికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎంపి డాక్టర్ వివేక్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా కమిటీ అధ్యక్షులు రావుల రాజేందర్ తదితరులున్నారు.

# నా చర్మంతో మీకు చెప్పులు కుట్టిస్తా

### - బిఆర్ఎస్ పార్టీ కార్యాలయసభలో విప్ కౌశిక్‌రెడ్డి





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత గడిచిన 10 సంవత్సరాలలో హుజురాబాద్ నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, రహదారులు, మంచినీటి సౌకర్యం, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భవనాలు ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, మళ్లి రేపు బిఆర్ఎస్ ప్రభుత్వంలోకి వచ్చి కేసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టబోతున్నారని విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని సిటి సెంట్రల్ హాల్‌ను బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యాలయంగా ఆశేశంగా తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కౌశిక్‌రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయని, 5మండలాల ప్రజలకు హుజురాబాద్ అనువుగా ఉంటుందని, బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మీ బిడ్డగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి. నేను గెలిచాక నా చర్మంతో నియోజకవర్గ ప్రజలతో చెప్పులు కుట్టిస్తానని కౌశిక్‌రెడ్డి ఉద్వేగభరితంగా మాట్లాడారు. అభివృద్ధి కోరుకునే తల్లిదండ్రులు మీ బిడ్డగా నన్ను సాదుకుంటారో.. నన్ను సంపుకుంటారో.. అది మీ చేతుల్లో ఉంది. ప్రతిపక్ష పార్టీల నేతలు కల్లబొల్లి మాటాలతో, సానుభూతి మాటాలతో నియోజకవర్గ ప్రజలను మరోసారి మోసం చేయడానికి చూస్తున్నారని ఆయన అన్నారు. రెండు సంవత్సరాల క్రితం గెలిచిన పెద్ద మనిషి రెండు తట్టల మట్టి పోయలేదని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలోని గ్రామాలు, హుజురాబాద్, జమ్మికుంట లాంటి మున్సిపాలిటీలలో వందలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టవల్సి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆయన ఇచ్చే దిశ, నిర్దేశాల మేరకు నడుచుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్ పార్టీ అని, అది ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే సాధ్యమవుతుందని, 93లక్షల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు రైతుభీమాలాగా, కేసిఆర్ భీమా.. మీ ఇంటికి ధీమా.. పథకం ఎన్నికల అనంతరం మీ ముంగిట్లోకి రానున్నట్లు కౌశిక్‌రెడ్డి అభయం ఇచ్చారు. రాజకీయ పార్టీల నాయకులు గానీ, ప్రజల సొమ్మును ప్రభుత్వ ఉద్యోగులు, అన్ని స్థాయిల వారు జీతంగా తీసుకుంటూ ప్రజలకు పనిచేయకపోతే.. కార్యాలయాల చుట్టూ వారిని తిప్పించుకుంటే ఆ సందర్భాలలో మాత్రమే నా నియోజకవర్గ ప్రజలకు బాధ కలిగితే.. నాకు బాధ కలిగిన విధంగా ఒకటి, రెండు సార్లు నేను కోపానికి వచ్చానే తప్ప, అనుచితంగా ఎవరి పట్ల నేను ప్రవర్తించనని, నేను ఒక రైతు బిడ్డనని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. కొంత మంది కుట్రదారులు నేను కోపానికి వస్తానని, నాపై తప్పుడు ప్రచారం చేస్తూ వారి పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నారని, దయచేసి ప్రజలు తప్పుడు పుకార్లను నమ్మవద్దని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజల ఆధారణ చూస్తుంటే నా తల్లిదండ్రులే గుర్తుకు వస్తున్నారని, అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే మీ వాకిట్లో సేవకునిగా పనిచేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎన్నికల నిబంధనలకు లోబడి అడుగు ముందుకు వేయాలని, ప్రతిపక్షాలు గుంటకాడ నక్కలా ఎక్కడ తప్పు దొరుకుతుందోనని ఎదురుచూస్తున్నారని, వారికి మనం అవకాశం ఇవ్వవద్దని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. అనంతరం ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, జెడ్పిటిసి బక్కారెడ్డి, మండల అధ్యక్షులు ఐలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సనుగుల గ్రామాన్ని సందర్శించిన అధికారుల బృందం



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం సనుగుల గ్రామాన్ని నాన్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల బృందం సందర్శించారు. అధికారులు భావనా, రజత్ శర్మ, షకీరాతోర్, కుమార్ శర్మ, ప్రామాణిక తదితరులు గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, శ్మశాన వాటిక, కంపోస్ట్ షెడ్ తదితర వాటిని పరిశీలించారు. అలాగే నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ, ఆరోగ్య ఉప కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. వీటి వెంట గ్రామ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, ఉపాధి హామీ ఎపిఓ రాజయ్య, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికలు జరిగేలా చర్యలు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - విస్తృతంగా వాహనాల తనిఖీ



**వేములవాడ, ప్రభాతవార్త:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం బుధవారం వేములవాడ పట్టణం కోరుట్ల బస్టాండ్ వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు, జిల్లాలో ఐదు చెక్ పోస్టులతోపాటు ఐదు టీమ్స్‌తో డైనమిక్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు, వాహన దారులు ఎన్నికల నియమావళి పాటిస్తూ సహకరించాలని కోరారు. అక్రమంగా నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, ఆర్ఎస్ఐ శ్రవణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల్లో మాస్టర్‌ప్లాన్ అడుగు పెట్టనివ్వను

### - మున్సిపాలిటీ మాస్టర్‌ప్లాన్‌కు అంబారిపేట్‌కు సంబంధం ఏమిటీ
### - మాస్టర్‌ప్లాన్ కత్తి మెడపై వేలాడుతూనే ఉంది
### - మాస్టర్‌ప్లాన్ జగిత్యాల పట్టణానికి పరిమితం చేయాలి
### - మాస్టర్‌ప్లాన్ నుండి అంబారిపేట్ తొలగించాలి
### - కాంగ్రెస్‌లో చేరిన యువకులు - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామాల్లో మాస్టర్ ప్లాన్ అడుగు పెట్టనివ్వనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం అంబారిపేట్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.అంతకుముందు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి పరిమితం చేయాల్సిన మాస్టర్‌ప్లాన్‌లో అంబారిపేట్ గ్రామాన్ని చేర్చడం ఏమిటన్నారు.అంబారిపేట్ గ్రామాన్ని మాస్టర్‌ప్లాన్‌లో చేర్చడంతో భూములు ధరలు పాతాళానికి పడిపోయాయన్నారు.కనీసం అవసరానికి భూమి అమ్ముకుందామన్న కొనేవాళ్లు కరువయ్యారు.అంబారిపేట్ గ్రామ రైతులు గ్రామస్తులు తమహక్కుల సాధన కోసం ఉద్యమిస్తే వెనుకడుగు వేసి కేవలం తాత్కాలికంగా మాత్రమే జీవో ఉపసంహరించారు.అంబారిపేట్‌పై మాస్టర్ ప్లాన్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉందన్నారు. అంబారిపేట్, నర్సింగాపూర్, హస్నాబాద్, తిమ్మాపూర్, తిప్పన్నపేట్,మెతె గ్రామాలకు మాస్టర్‌ప్లాన్‌లో చేర్చి ఇప్పుడు నష్టం కాకుండా చూస్తానంటూ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు.అంబారిపేట్ గ్రామానికి నష్టం రాకుండా చూడడం కాదు మాస్టర్‌ప్లాన్‌లో నుండి తొలగించాలని అన్నారు.అంబారిపేట్ గ్రామంలో మాస్టర్‌ప్లాన్ అడుగు కూడా పెట్టనివ్వను అంబారిపేట్ గ్రామ ప్రజలకు అండగా నిలుస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాస్టర్ ప్లాన్‌ను కేవలం జగిత్యాల పట్టణానికి పరిమితం చేస్తామని పరిసర గ్రామాలకు సంబంధం లేకుండా అడుగు కూడా గ్రామాల్లో పెట్టకుండా మాస్టర్‌ప్లాన్ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈనెల 20న జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో నిర్వహించే సమావేశానికి రాహుల్‌గాంధీ ప్రియాంకగాంధీ వస్తున్నారని ప్రతిఇల్లు కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.కాంగ్రెస్‌పార్టీలో యువకులు గ్రామస్తులు చేరి అండగా నిలువడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ అంబారిపేట్ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలను సిఎం కెసిఆర్ కాపీ కొట్టారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ 500కే సిలిండర్ పెన్షన్ 4000,మహాలక్ష్మి పథకం కింద వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇస్తే సిఎం కెసిఆర్ మేము కూడా ఇస్తామంటూ చెప్పడం హాస్యాస్పదమన్నారు.కళ్యాణలక్ష్మితో పాటు నవవధువుకు తులం బంగారం పెడతామన్నారు.సిఎం కెసిఆర్ పాలనలో ఐదేళ్లు గడుస్తున్న పూర్తిగా రుణమాఫీ కాలేదన్నారు.అంతర్గాంలో కూడా కాంగ్రెస్ పాలనలో కట్టిన ఇందిరమ్మ ఇల్లే ఉన్నాయి.ఇల్లులేని వారికి పార్టీలకు అతీతంగా ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు ఇస్తామని అన్నారు.ప్రజలారా ఆలోచించండి.అండగా నిలిచి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

## దుబాయి మిడిల్ ఈస్ట్ సెంటర్ ప్రతినిధులతో

# తెలంగాణ బృందం సమావేశం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దుబాయిలోని మిడిల్ ఈస్ట్ సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ అధినేత డా.అహ్మద్ అల్ హాష్మి,సెక్రెటరీ రిజి జాయ్‌తో బుధవారం తెలంగాణ గల్ఫ్ సంఘాల ప్రతినిధులు సమావేశం జరిగింది.భారత్ నుంచి గల్ఫ్ దేశాలకు ఉద్యోగానికి వెళ్లే కార్మికుల కోసం భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒకరోజు ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ గురించి మంద భీంరెడ్డి మిడిల్ ఈస్ట్ సెంటర్ ప్రతినిధులకు వివరించారు.భారత ప్రభుత్వం ప్రచురించిన అవగాహన పుస్తకాలను వారికి బహుకరించారు.గల్ఫ్ వలస కార్మికుల కోసం భారత ప్రభుత్వం చేపట్టిన మదద్ ఈ-మైగ్రేట్ వ్యవస్థల గురించిన సమాచార పత్రాలను ఇచ్చారు.గమ్యస్థాన గల్ఫ్ దేశమైన యూఏఈలోని దుబాయికి చేరుకున్న అన్ని దేశాల కార్మికులకు,ఉద్యోగులకు వారు నిర్వహించే పోస్ట్ అరైవల్ ఓరియెంటేషన్ అవగాహన కార్యక్రమాల గురించి మిడిల్ ఈస్ట్ సెంటర్ ప్రతినిధులు వివరించారు.ఇండియా నుంచి దుబాయికి వచ్చిన ప్రతినిధులు మంద భీంరెడ్డి,స్వదేశ్ పరికిపండ్ల ,దుబాయిలో నివసిస్తున్న రేండ్ల శ్రీనివాస్,రాణికోట్ల ,బీరెల్లి తిరుమల్‌రావు,కిరణ్‌కుమార్ పీచర పాల్గొన్నారు.



# మెరిసిన కనగర్తి క్రీడా కుసుమాలు



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌టిపిసి లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఓదెల మండలం కనగర్తి హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఈనెల నల్గొండలో 25, 26వ తేదిలలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఈటి శ్రీవిష్ణు, దాసరి పద్మలు తెలిపారు. కాగా రాష్ట్రస్థాయి క్రీడలకు వేల్పుల అక్షయ తండ్రి గట్టయ్య, గుంటి కావ్య తండ్రి కొమురయ్య, రాయిల్ల కళ్యాణి తండ్రి రాజ్ కుమార్, రాదండి అశ్రిత్, దొడ్డి కార్తీక్ తండ్రి మొండయ్య, పిట్టల అరుణ్‌కుమార్‌లు ఎంపికయ్యారు. గెలుపొందిన క్రీడాకారులకు, సహకరించిన తల్లిదండ్రులకు, ప్రోత్సాహం అందిస్తున్న సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ ముత్యాల సందీప్ కి పాఠశాల యజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల కొరకు ఏర్పాట్లు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలి





**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తిచేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ మెడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ మహిళా(ఎస్సి) కళాశాలలో ఏర్పాటు చేసిన మానకొండూర్ నియోజకవర్గం డిస్ట్రిబ్యుషన్, రిసెప్షన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఏర్పాట్లను పూర్తిచేసుకోవాలని సూచించారు. కళాశాల వద్ద వాహనాల పార్కింగ్ కొరకు స్థలాన్ని చదునుచేయాలని అన్నారు. అనంతరం మానకొండూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సి-విజిల్, సువిధ, కంట్రోల్ రూంలలో ఏర్పాట్లను పరిశీలించి అనంతరం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి వద్ద గల స్టాటిక్ సర్వే లైన్ చెక్ పోస్ట్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, తహసిల్దార్ కనకయ్య, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని విఆర్ఎన్ గార్డెన్స్‌లో మహా బతుకమ్మ పండుగ వేడుకలను సంఘ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి సమక్షంలో బుధవారం అంగరంగ వైభంగా నిర్వహించారు. కాగా ఇట్టి వేడుకలకు ఆర్యవైశ్య మహాసభ నాయకులు మైలారపు లింబాద్రి, సంఘ నాయకులు హాజరు కాగా ఆర్యవైశ్య సంఘ మహిళ భక్తులు రంగు రంగుల పూలతో, తీర్కొపూలతో బతుకమ్మను పేర్చి అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటా లాడుతూ దండియా ఆడుతూ కోలహా లంగా సందడిగా సమీపంలోని కాలువలో, నీటి కుంటలలో బతుకమ్మలను నిమజ్జనం చేశా రు. అలాగే దండియా ఆడి పాడిన మహి ళలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బహుమ తులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు చాడ చందు, దొంతుల లక్ష్మీ నారాయణ, కోట కిరణ్, కట్కం శంకర్, మహిళ భక్తులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పాలనలో రైతులు,నిరుద్యోగులు ఆత్మహత్యలు

**- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం - కోతల్లేకుండా వడ్లు కొంటాం**
**- క్వింటాళుపై మద్దతు ధరకు అదనంగా రూ.500 ఇస్తాం**
**- ఆడబిడ్డకు ప్రతినెలా రూ.2500**
**- తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు,సన్నబియ్యం పంపిణీ చేస్తాం**
**- కాంగ్రెస్‌లో చేరిన ధర్మాజీపేట,వస్తాపూర్ యువకులు,ఆదివాసీలు,మహిళలు**
**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పాలనలో రైతులు,నిరుద్యోగులూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.రాయికల్ మండలం ధర్మాజీ పేట్ గ్రామంలో మాజీ సర్పంచ్ గంగరాజంతో పాటు వస్తాపూర్‌లో మహిళలు,యువకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.బిఆర్ఎస్ పాలనకు ముగింపు పలుకాలని,కాంగ్రెస్ పాలనలోనే న్యాయం జరుగుతుందని యువకులు కాంగ్రెస్‌లో చేరడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.రోడ్డు సౌకర్యాలు,మంచినీటి సౌకర్యం కల్పించాలని దివంగత మాజీ మంత్రి రత్నాకర్‌కు తనకు సూచించారని ,ఒడ్డెలింగాపూర్ రోడ్డు తాట్లవాయి వరకు ఏర్పాటు వేశామన్నారు.మంచినీటి సౌకర్యం కోసం బావులు తవ్వినం,బోర్లు వేసినామన్నారు.ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలోని సౌకర్యాల కన్నా తెలంగాణ రాష్ట్రంలో అదనపు సౌకర్యాలు కల్పించలేదని,కేవలం ప్రకటనలకే పరిమితమైన సిఎం కెసిఆర్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.తెలంగాణ ప్రాంతంలో బావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెబితే,కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవాలని టిడిపి వాళ్లు ఎద్దేవా చేశారని గుర్తు చేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైలుపై చేశారని గుర్తు చేశారు.వ్యవసాయ విద్యుత్ బకాయిలు మాఫీ చేశారన్నారు.రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించాలని ఆలోచించి,అమలు చేసింది కాంగ్రెస్‌పార్టీయేనన్నారు.5 ఏండ్లనుండి రేషన్‌కార్డు ఇచ్చారా అని అడిగితే ప్రజలు ఇవ్వలేదంటూ సమాధానం చెప్పారు.ఐదేళ్ల కాలంలో ఎన్ని రేషన్‌కార్డులు ఇచ్చారో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ పాలనలో నిరంతరం రేషన్‌కార్డు జారీ చేస్తామన్నారు.బియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు ఇచ్చినామని,బియ్యం తరహా ఏమీ ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్ రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇస్తామని,సిలిండర్ రూ.500 లకే రాజస్థాన్‌లో ఇస్తున్నామని తెలంగాణలోనూ సిలిండర్ రూ.500 లకు ఇస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే పసుపు కూడా దొరకదు.ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం ఏదైనా ఉన్నదా ఉంటే చెప్పాలన్నారు.ఇళ్లులేని నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేసినామని,ఊరికి ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇల్లు అయినా నిర్మించారా మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడన్నా వస్తున్నాయా కమిషన్ కోసం భగీరథ చేపట్టారని అన్నారు.ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఇస్తామన్నారు.గృహలక్ష్మి లబ్దిదారులకు కూడా మరో రూ.2 లక్షలు ఇస్తామని,ఇల్లులేనోళ్లకు ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.



## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సతీమణి రాధిక ఇంటింట ప్రచారం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని 34వ వార్డులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మద్దతుగా ఎమ్మెల్యే సతీమణీ రాధికసంజయ్ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించాలని జగిత్యాల అభివృద్దికి సహకరించాలని కోరారు.వెంట స్థానిక కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు,వార్డు నాయకులు, మహిళలు, కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ప్రధాని మోడీని విమర్శించే
# నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు

**- సీఎం కేసీఆర్ కొడుకు కాకపోతే కేటీఆర్ జీరో**
**- షాడో ముఖ్యమంత్రి కేటీఆర్‌కు త్వరలోనే తగిన గుణపాఠం**
**- బీజేపీ రాష్ట్ర నాయకులు కొట్టె మురళీ కృష్ణ**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ బీఆర్ఎస్ సభలో మంత్రి కేటీఆర్ ప్రధానమంత్రి మోడీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బీజేపీపై మంత్రి కేటీఆర్‌వి అర్ధరహిత, పనికిమాలిన వ్యాఖ్యలని, ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్ కాకపోతే ఆయన జీరో స్థాయి నేతేనని, ప్రధాన నరేంద్ర మోడీ, బీజేపీ గురించచి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు కొట్టె మురళి కృష్ణ విమర్శించారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న రాజకీయ ఆకాంక్షతో బీజేపిని టార్గెట్ చేస్తూ పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. దేశ హితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని మోడీని ప్రపంచ దేశాలు మెచ్చుకొని కితాబిస్తుంటేప మంత్రి కేటీఆర్ మాత్రం అర్ధం లేని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారని, వేల కోట్ల నిధుల పనులు పార్లమెంటు పరిధిలో జరుగుతున్నాయన్నారు. కరీంగనర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని, వందల కోట్ల నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తుంది కూడా కేంద్రంలోని మోడీ ప్రభుత్వమేననే విషయం మంత్రి కేటీఆర్ గుర్తు పెట్టుకుని మాట్లాడితే మంచిదన్నారు. నేటి భారత దేశాన్ని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ చలవతో దేశానికి ఈ స్థితి లభించిందనే విషయం దేశ ప్రజలకు అర్ధమైన మంత్రి కేటీఆర్‌కు అర్ధం కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అడక్కుండానే తెలంగాణకు ఎన్నో ఇచ్చిన కేంద్రం అధికారం ఇస్తే మరెన్నో ప్రయోజనాలు కలుగుతాయనే విషయాన్ని గుర్తుపెట్టుకొని బీజేపీకి రాబోయే ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## తనిఖీల్లో నగదు పట్టుకున్న పోలీసులు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్‌లో భాగంగా జిల్లా సరిహద్దు గల ఇబ్రహీంపట్నం మండలంలోని గండి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టగా ఎలాంటి రశీదు లేని రూ.ఒకలక్ష 30వేల నగదును బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి తనిఖీల్లో సరైన ఆధారిత పత్రాలు చూపని కారణంగా అట్టి డబ్బును సీజ్ చేసి జిల్లా అధికారులకు అప్పగించినట్లు మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ తెలిపారు. ఆయన వెంట ఎస్సై ఉమాసాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సరీలను శుభ్రం చేయకపోతే కఠిన చర్యలు

**-ఎంపిడివో బాబు**

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల పంచాయతీ అధికారి జి. విమల మండలంలోని కానిపర్తి, శంభునిపల్లి, దేశరాజు పల్లి గ్రామాల్లో నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణంతో పాటు వివిధ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు48 గంటల్లో అన్ని గ్రామపంచాయతీలలో ఉన్న నర్సరీలను పరిశుభ్రం చేసి, ఆ నర్సరీలో ఉన్నటువంటి మొక్కలను ఎత్తుల ప్రకారం ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయాలని సూచించారు. 48 గంటలలో నర్సరీలని పరిశుభ్రం చేయలేని పక్షంలో, అట్టి పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోబడ తాయని హెచ్చరించడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి రాజకీయ పార్టీల వాల్ పోస్టర్లు, వాల్ పెయింటింగ్ అన్ని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, ఎంపివో విమల, ఏపివో రమేష్, ఆయా



గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గ 5మండలాల పరిధిలో కొన్ని ప్రాంతాలలో విజయవాడ శ్రీ కనకదుర్గ ఆలయం మాదిరిగా కొందరు, బాసర శ్రీ సరస్వతి ఆలయం మాదిరిగా అమ్మవారు నాలుగో రోజు శ్రీ అన్నపూర్ణదేవి రూపంలో, మరికొన్ని చోట్ల శ్రీ మహాలక్ష్మిదేవిగా భక్తులకు అమ్మవార్లు దర్శనమిచ్చారు. హుజూరాబాద్ మండలంలో కొత్తగా ఏర్పడిన ఇందిరానగర్-శాలపల్లి గ్రామంలో ఈగల్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతియేటా దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ప్రధాన పూజారి బస్మాంగి సాత్విక్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఆ చిన్న పల్లెల్లో మహిళలు అమ్మవారికి సాయంత్రం వేళ మంగళహారతులు ఇచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు. నిర్వాహకులు బింగి రాణి, జడల సాయికుమార్, అభిరామ్, జడల సాయికృష్ణలతో పాటు పలువురు అమ్మవారి సేవలో నిమగ్నమైపోతున్నారు. మరో పక్క జమ్మికుంట హౌసింగ్‌బోర్డు కాలనీలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నిర్వాహకులు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి 108 కల్వ పూజలతో అష్టభిషేకం నిర్వహించారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవనం ప్రారంభం

**క్రమ శిక్షణకు మారుపేరు శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం**
**- మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



క్రమశిక్షణకు మారుపేరు శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణ జయంతి ఉత్సవాల్లో భాగంగా "స్వర్ణ జయంతి" నూతన పాఠశాల భవనాన్ని నిర్మించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతనంగా నిర్మించిన నూతన స్వర్ణ జ్యోతి నూతన భవనాన్ని బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. నూతన భవనానికి సహకరించిన పూర్వ విద్యార్థులు దాతలను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాప్రమాణాలు తగ్గాయని, విద్య మెరుగుపడాలంటే మాతృభాష విద్య బోధించవలసిందిగా, దభారతీయ సంస్కృతి సంప్రదాయాలను, సనాతన ధర్మ పరిరక్షణకై విద్య ఎంతో తోడ్పాడుతుందని, అలాంటి విద్యను శ్రీ సరస్వతి శిశు మందిరాలు అందిస్తాయని అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణ జయంతి ఉత్సవంలో స్వర్ణ జ్యోతి భవనాన్ని ప్రారంభం సందర్భంగా వారు పూర్వ విద్యార్థులకు, పోషకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కల్వల దీప్తి కిషన్ రెడ్డి, సభాధ్యక్షులు శీలం శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకులు సాంబయ్య, విద్యాపీఠ రాష్ట్ర సంఘటన కార్యదర్శి పథకమూర్తి శ్రీనివాస్ రావు, పాక రాజమౌళి, కాటం రవీందర్, సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవల రాజారెడ్డి, ఆకుల రాజేందర్‌లతో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన బిఆర్ఎస్ నేతల అనుచిత వ్యాఖ్యలు ఖండించిన వెంకటేష్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



బిజెపి పార్టీలో నుండి అధికార బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళిన నాయకులు అనవసరంగా ఈటల రాజేందర్ పై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని దళిత నాయకులు, బిజెపి జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి వెంకటేష్ అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం నియోజకవర్గంలోని కొంత మంది బిజెపి నాయకులు అధికార బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారని, వాళ్ళు ఎందుకు వెళ్ళారు, ఏ ప్రలోభాలకు లొంగిపోయారో ప్రజలందరికి తెలుసునని, ఇంకోసారి ఈటల గురించి మాట్లాడితే మీ బండారం బయటపెడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మయ్య, భారతీయ జనతా మోర్చా పట్టణ అధ్యక్షులు రాచపల్లి ప్రశాంత్, నాయకులు శనిగరపు రవి కుమార్, అఖిల్, అప్పం మధు యాదవ్, మల్లికార్జున్, మైనార్టీ మోర్చా నాయకుడు అహ్మద్ పాషా, గట్టు రాజేష్, పరశురాం గౌడ్, సుధాకర్ తో పాటు సుమారు 50 మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల పై ఆర్పీలు, ఓబిలకు అవగాహన

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు, ఓబిలకు ఓటర్ పై అవగాహన కార్యక్రమం బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, ఎడిఎంసి మల్లీశ్వరి లు హాజరయ్యారు. నిష్పక్షపాతంగా ఉంటూ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని తెలిపారు. మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్పీలు, ఓబిలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షుడు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి గౌడ సంఘం అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి స్వగృహానికి రాగా ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ తన వంతు గౌడ కులం నుండి అత్యధిక ఓట్లు వేయించి కౌశిక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, వీణవంక గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ళపల్లి మహేష్, తిరుపతి గౌడ్, నారాయణ గౌడ్, మధు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ను అడ్డుకున్న గ్రామస్థులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో బుధవారం అక్రమంగా వాగు నుండి ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను గూడూరు గ్రామ రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న తరుణంలో వాగులో నిర్మించిన చెక్ డ్యాం తెగిపోవడానికి దారితీస్తుందని రైతులు అన్నారు. ఇసుక తరలించడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, పంటలకు నీళ్ళ కొరత ఏర్పడి రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల వద్దకు వెళ్ళేదారులు అధ్వానంగా తయారవుతున్నాయని, కూలీలు, రైతులు నడవటానికి ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటువంటి అక్రమ ఇసుక రవాణాలను పూర్తిస్థాయిలో నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

## మెట్‌పల్లిలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరి ఏలేటి ముత్యంరెడ్డి బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి పోటీలలో జిల్లాలోని 18 మండలాల నుండి క్రీడాకారులు పాల్గొనగా రన్నింగ్, జంపింగ్, త్రో విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పిఈటిలు, పాఠశాలల యాజమాన్యం పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో

**- ఎమ్మెల్యే కోరురుకంటి చందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. రామగుండంకార్పొరేషన్ పరిధి యైటిక్లయిన్‌కాలనీలో మంగళవారం రాత్రి బస్తీ నిద్ర చేశారు. బుధవారం కాలనీలోని 15, 16, 17 డివిజన్లలో ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతీ ఇంటింటికి, గడప గడపకు తిరుగుతూ ప్రజల కష్ట సుఖాలను విచారిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, నూతన మేనిఫెస్టోతో కలగనున్న సంక్షేమం గురించి వివరించారు. మానవీయ కోణంలో ప్రజల కోసం ఆలోచన చేసే మహా నేత సిఎం కెసిఆర్ అని, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిగా, రామగుండంలో ఎమ్మెల్యేగా తనను రెండవ సారి గెలిపించాలని కోరారు. కార్పొరేటర్లు సాగంటి శంకర్, మందల కిషన్ రెడ్డి, అయిలి శ్రీనివాస్, మేడి సదయ్య, తాళ్లపల్లి రాజయ్య, గౌస్ పాషా, గుంపుల ఓదెలు యాదవ్, మారెల్లి రాజిరెడ్డి, గుడెల్లి రాంచందర్, విజయ చంద్రశేఖర్, పులి రాకేష్, కుమార్ నాయక్ తదితరులటున్నారు.

### సింగరేణి కార్మికులను కంటికి రెప్పలా కాపాడుతున్న సిఎం కెసిఆర్

సింగరేణి కార్మికులను సిఎం కెసిఆర్ కంటికి రెప్పలా కాపాడుతున్నారని ఎమ్మెల్యే చందర్ అన్నారు. సింగరేణి ఓసిపి 3, వకీలుపల్లి గనులపై బుధవారం కార్మికులను ఆయన బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా గేట్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండే సిఎం కెసిఆర్‌కు మద్దతుగా నిలవాలని సింగరేణి కార్మికులను కోరారు. రామగుండం నియోజక వర్గంలో ఒక దుర్మార్గ రాజకీయ కుట్ర జరుగుతుందని, ఎన్నడూ ప్రజల మధ్య ఉండని వాళ్లు, ప్రజల కోసం పని చేయని వాళ్లు, ఎన్నికలు రాగానే వస్తారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి మాటలు నమ్మితే గోసపడుతారని అన్నారు. టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, నాయకులు తాళ్ల రాజయ్య, మల్లికార్జున్ తదితరులున్నారు.

### బిజెపి, కాంగ్రెస్‌ల నుంచి బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మాజీ కౌన్సెలర్, బిజెపి యైటింక్లయిన్‌కాలనీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, దాసరి సుశీల, యువ మోర్చ మండల అధ్యక్షుడు వడ్లకొండ శ్యాం సుందర్, బిసి సెల్ మండల అధ్యక్షుడు ఇల్లందుల రమేష్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ నుంచి లావుడ్య సమ్మయ్య నాయక్, బిజెపి నాయకులు దాసారపు విజయ్ కుమార్, తాళ్లపల్లి శ్రీకాంత్, కన్నూరి భాస్కర్, కొత్త శ్రీనివాస్, ఆడునూరి రాజు, భరత్ కుమార్, రామిళ్ల వెంకటేష్, పోలు రమేష్ చారి, కోమల, వకుల రజిత, మౌనిక, స్వప్న, కోమల, శారద, రాజయ్యతోపాటు 100 మంది బిఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే చందర్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రాబోయేది కాంగ్రెస్ రాజ్యమే

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రానున్న శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అనూహ్యమైన ఫలితాలు సాధించి కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, రాబోయేది కాంగ్రెస్ రాజ్యమేనని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని వీడి మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో చేరిన 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, కొత్త సత్య నారాయణ రెడ్డి, సొప్పదండి దుర్గా ప్రసాద్, కాలనీ కాంగ్రెస్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సాదారంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో ప్రజల సానుభూతితో గెలిచిన తరువాత కోరుకంటి చందర్ ఎంతో మంది నిరుద్యోగుల చావుకు కారకుడ య్యాడని, ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, అవినీతి పరులను ఓడిస్తారని అన్నారు. సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులను పంచుతూ గడప గడపకు తిరుగుతూ పతాకాల గురించి ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావే శంలో



పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, అక్బర్ అలీ, పోగుల వీరారెడ్డి, సల్లావుద్దీన్, చాట్ల సదానందం, శనిగరం తిరుపతి, అనుమ రాములు, యాదగిరి తిరుపతి, దేవనపల్లి చక్రపాణి, మోతుకు అవినాష్, ఊదరి నరేష్, హరిహర నాయక్, మొహమ్మద్ ఫయాజ్ తదితరులున్నారు.

# కమీషన్‌కు కక్కుర్తి పడి బిసి బంధు ఇవ్వలేదు

**- బోదాసు రజిత ఆవేదన**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి బంధు పథకానికి అన్ని విధాలుగా అర్హురాలినైన నేను బిసి బంధు పథకానికి దరఖాస్తు చేసుకోగా, లిస్ట్‌లో మీ పేరు ఉందని, పది వేలు కమీషన్ ఇస్తే బిసి బంధు వస్తుందని గోపాల్ పల్లె సర్పంచ్ ఓ నెంబర్ నాకు పంపి డబ్బులు ఆ నెంబర్‌కు పంపాలని చెప్పారని ఆరోపిస్తూ తన ఆర్థిక పరిస్థితి బాగా లేక నేను కమీషన్ డబ్బులు పంపక పోవడంతో బిసి బంధు లిస్ట్‌లో నాపేరు రాలేదని బోదాసు రజిత మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మాకు ఉన్న ఇళ్లు కూలిపోవడంతో మా తల్లి ఇంటి వద్ద తలదాచుకుంటున్నానని, అన్ని విధాలుగా అర్హురాలైన నాకు గృహలక్ష్మి పథకంలో ఇప్పుడు వచ్చిన లిస్ట్‌లోపేరు రాలేదు కానీ అనర్హులు మాత్రం గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులయ్యారని ఆరోపిస్తూ ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులు మాత్రం గృహలక్ష్మి పథకంలో ఎలా లబ్ధిదారులు అయ్యారని ప్రశ్నిస్తూ ఆవేదన వ్యక్తం



చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పం దించి, అన్ని విధాలా అర్హురా లిలైన నాకు బిసి బంధు తోపాటు గృహలక్ష్మి పథకం అందించి, ఆదు కోవాలని రజిత వేడు కున్నారు. ఈ విష యంపై సర్పంచ్ నరే ష్‌ను ఫోన్‌లో వివరణ కోరగా, బిసిబంధు విష యంలో కమీషన్ అడిగా మనేది అవాస్తవమని, బిసి బంధు, గృహలక్ష్మి పథకం, రెండవ లిస్ట్‌లో మరికొందరికి రానుం దని, ఎన్నికల కోడ్ రావడంతో ఆ లిస్ట్ ఆగిపోయిందని

# చల్మెడ గెలుపు కోసం గడపగడపకు ప్రచారం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు గెలుపు కోసం 21వ వార్డు కౌన్సెలర్ నరాల శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, బిఆర్ఎస్ మేనిఫోస్టోను తెలియజేస్తూ, వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావును ఈ సారి ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు బత్తుల దేవరాజు, బిఆర్ఎస్ నాయకులు పులి రవి గౌడ్, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, నేరెళ్ల రాజు గౌడ్, నేరెళ్ల అంజి గౌడ్, చల్ల దిలీప్, సుగురి నరేష్, మామిండ్ల రాము, వస్తాద్, శ్రీనివాస్, సంజీవ్, చక్రి, బాలు, తదితరులున్నారు.



పెద్దపల్లి వార్త

# విద్యా రత్న అవార్డు అందుకున్న గూళ్ల లక్ష్మణ్ కుమార్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీకి చెందిన శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్ విద్యా రత్న అవార్డు అందుకున్నారు. ఈ నెల 15న న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ ఐ 4వ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఎ) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రమనియన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఢిల్లీ అధ్యక్షులు మాన్వీర్‌సింగ్ పర్చా, నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయలలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ పానుగంటి రాజలింగం తదితరులున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మానస, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శశికుమార్, టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, జక్కుల దామోదర్, 16వ డివిజన్ కార్పొరేటర్ ఎం.కిషన్ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# నత్త నడకన కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



వేములవాడలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. వేములవాడ పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా రహదారికి ఇరువైపులా డ్రైనేజీతోపాటు ఫుట్‌పాత్ నిర్మాణ పనులు చేపట్టగా, ఆ పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో ఇటు వ్యాపారులు, అటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పలువురు వాపోతున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనుల ద్వారా నడిచేటప్పుడు గుంతలో పడి కొన్ని సందర్భాల్లో గాయాల పాలవుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే శరవేగంగా పూర్తి చేయాలని వేడుకుంటున్నారు.

# మానవత్వం చాటుకున్న మహిళా కూరగాయల వ్యాపారి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో కూరగాయల వ్యాపారం చేసుకునే గుడి స్వప్న తన మానవత్వాన్ని చాటుకుంది. రోజూవారి పనుల్లో భాగంగా ఉదయం 4 గంటల సమయంలో మంథనిలోని కూరగాయల మార్కెట్‌కు వెళ్లి హోల్ సేల్ ధరలకు తీసుకు వచ్చే క్రమంలో మంథనికి చెందిన హోల్‌సేల్ వ్యాపారి కుమురవెల్లి తిరుపతి కూరగాయలను కవర్లలో ప్యాక్ చేస్తుండగా, తన చేతికి ఉన్న తులం బంగారు ఉంగరం వేలి నుంచి జారి పోయి కవర్లో పడగా, తిరిగి అతన్ని ఫోన్ ద్వారా సంప్రదించి, బంగారాన్ని అప్పగించిన, తన నిజాయితీని చాటుకుంది. దీంతో నిజాయితీని చాటుకున్న ఆమెను సదరు హోల్ సేల్ వ్యాపారి తిరుపతి అభినందించారు.

# అభివృద్ధి చేసేటోన్ని.. అందుబాటులో ఉండేటోన్ని మరొకసారి దీవించండి

**-బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్**
**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆర్నకొండ, రాగంపేట గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక బిడ్డనైనా నన్ను ఆశీర్వదించ వాలని కోరారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలేకపో యారని అన్నారు. ఎన్నికలముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదని, పార్టీలకుఅతీతంగా నేను అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్నానని అన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ, ఏ ఆపద వచ్చినా నేను అండగా నిలుస్తానని అన్నారు. 60 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని అన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను, మహిళలను, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కెసిఆర్ కార్యదీక్షతను తెలియజేస్తుందని బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు.



# చొప్పదండి వార్త

## పిట్టల ఎల్లయ్యపల్లి లో ఉచిత పశువైద్య శిబిరం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఉచిత గర్భాకోశ వ్యాధులకు చికిత్స శిబిరం, సూడి పరీక్షలు, దూడలలో నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ అభివృద్ధి సూపర్వైజర్ రాఘవ మాట్లాడుతూ.... కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పాడి పశువుల సంతతిని వృద్ధి చేసుకోగలరని సూచించారు. గతంలో పశువుల కృత్రిమ గర్భాధారణ చేసిన సమయం లో ఆడ లేక మగ దూడ జన్మించేవని గుర్తు చేశారు. ఇప్పుడు కృత్రిమ గర్భధారణ చేయడం ద్వారా ఆడ దూడలు మాత్రమే జన్మిస్తాయని స్పష్టం చేశారు. ఈ వీర్యానికి మార్కెట్ రేట్ రూ. 600 ఉండగా సబ్సిడీ పై రూ. 250 అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలని వారు కోరారు. ఉచిత పశు వైద్య శిబిరంలో 40 పశువులకు గర్భకోశ వ్యాధి



చికిత్సలు, 25 దూడలకు నట్టల నివారణ మం దులు తాగిం చారు. 4 కృత్రిమ గర్భధారణ చేసి మందులు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ కె. కుమార స్వామి, గోపాల మిత్రులు శివతి ఉమా మహేష్, ఓదెలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు


**చొప్పదండి ప్రభాతవార్త:**



స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐకెపి ఏపిఎం నర్మద పాల్గొని బతుకమ్మ గొప్పతనాన్ని వర్ణిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పండుగఅయినటువంటి బతుకమ్మ ఆడపడుచులందరికి వాళ్ల ధైర్యానికి సహనానికి ప్రతీక అని అన్నారు. అన్ని పండుగలకు దేవుళ్లకు పూలతో పూజలు చేసి పూజిస్తే బతుకమ్మ పండుగను మాత్రం పూలనే దేవతగా చేసి పండగ జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్కుమార్, వెంగళ హరిప్రసాద్, అధ్యాపక బృందం ఆంజనేయులు, రాజేశం, జగన్, స్వప్న, మౌనిక, లహరి, రేఖ, చారి, గంగాధర్, రాజేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**మల్యాల, ప్రభాత వార్త:**



దుర్గదేవి నవరాత్రోత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ సంఘం నాయకులు దొంతరవేణి శేఖర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిసి కాలనీ నుండి మహిళలు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఊరేగింపుతో మల్యాల అంగడిబజార్ వద్దకు వెళ్ళి సామూహికంగా గౌరమ్మకు బతుకమ్మలతో ఆటపాటలతో వేడుకలు నిర్వహించారు. అంతేకాకుండా పోచమ్మ గుడి వద్ద దుర్గామాత మండపాల వద్ద మహిళలు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి శరన్నవరాత్రులలో బతుకమ్మను అమ్మవారి రూపంలో కొలవడం జరిగింది. బతుకమ్మ పాటలతో అత్యంత ఉత్సాహంతో విద్యార్థినీలు బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది. విద్యార్థినీలు సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పులి గంగయ్య మాట్లాడుతూ.... వివిధ రంగుల పూలతో విద్యార్థినులు పేర్చిన బతుకమ్మలను అభినందిస్తూ బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పులి గంగయ్య, అధ్యాపకులు వాణి రాజిరెడ్డి, రాజు, సుమన్, సునీత, కృష్ణ, వేణు, అరవింద్, కుమార్, నీరజ, నవత, నిహారిక, సాయి ప్రసాద్, తిరుపతి, సతీష్, కుమార్ పాల్గొన్నారు.

## ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ అందజేత

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన కొమ్ము రాజయ్య కొమ్ము అనసూర్య ఇద్దరు తల్లిదండ్రులు ఆరు రోజుల వ్యవధిలో చనిపోవడంతో కుమారుడు కొమ్ము నవదీప్ (12) అనాథగా మారినాడు. కుమారుడు మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. అనాథగా మారినందున దాతలు ఆదుకోవాలని సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ కోరారు. దాతల సహకారంతో 30 వేల రూపాయలను జమచేసి, చొప్పదండి పాక్స్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేశామని సర్పంచ్ తెలిపారు. వారి ఇంటికి వెళ్లి కొమ్ము నవదీప్కు ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ను అందజేశారు. ఇట్టి రూపాయలను ఇచ్చిన దాతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, పాక్స్ డైరెక్టర్ చొక్కల్ల తిరుపతి, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, ఆకుల సురేష్, మాచర్ల హర్షిత, కో ఆప్షన్ సభ్యులు కొమ్ము ఓదేలు, మాజీ ఎంపిటిసి రాజయ్య, నాయకులు మాచర్ల నారాయణ, వడ్లూరి రాములు, వడ్లూరి రవి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగృహంలో కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం, పెగడపల్లి, మిర్జంపేట్ గ్రామాలకు చెందిన మేడి తిరుపతి గౌడ్, ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్‌గౌడ్, రైతు సమన్వయ సమితి సభ్యుడు మేడి సదానందం, సతీష్, రవి, వలిగంటి లలితా రామచంద్రం, ఎక్స్ ఎంపిటిసి యాదగిరి సతీష్, నరహరి, ఉయ్యాల రాకేష్, సుమన్, వంశీ, మహేష్, సురేష్, సతీష్, సురేష్, రాజులు, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి చింతకుంట విజయరమణారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**జూలపల్లి, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కుమ్మరి కుంట గ్రామంలో బుధవారం పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రమణా రావు సమక్షంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొత్త మధు వార్డ్ సభ్యులు దొడ్డ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయరమణారావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట గ్రామశాఖ అధ్యక్షులు తీగల శ్రీకాంత్, సీనియర్ నాయకులు సాగంటి మహేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చొప్పదండి నరేష్, కుమ్మరి కుంట సోషల్ మీడియా ఇన్చార్జి శివ, వడ్లకొండ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## వరిలో చీడపీడలను నివారించాలి

**జూలపల్లి, ప్రభాతవార్త :**

వరిపంటలో తరచుగా వచ్చే చీడపీడలను రైతులు సమయస్ఫూర్తితో గుర్తించి నివారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రత్యూష కోరారు. బుధవారం మండలంలోని పలువురు రైతుల పంట పొలాలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ప్రత్యూష మాట్లాడుతూ ఈ సమయంలో వరి పొలాల్లో మోగి పురుగు బ్యాక్టీరియా తెగుళ్ల రైతులు గమనించాలని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్హైడ్రోక్లోరైడ్ గుళికలను ఎకరానికి 10 కేజీల చొప్పున పొట్టి దశలు మూడు మిల్లీలీటర్ క్లోరో ఫర్నీ లేదా టెట్రానిలి ప్రోల్ మందును ఐదు మిల్లీలీటర్ మందును లీటర్ నీటిలో కలపాలని తెలిపారు. ఏఈఓలు శ్రీవాణి, రాకేష్, రైతులు దామోదర్‌రెడ్డి, తిరుపతి ఉన్నారు.

# చల్మెడ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలి

**- కౌన్సెలర్ నిమ్మశెట్టి విజయ్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.

కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని, దానికి ప్రజలందరూ సహకరించాలని కౌన్సెలర్ నిమ్మశెట్టి విజయ్ కోరారు. వేములవాడ పట్టణ మూడవ వార్డు లక్ష్మీపురంలో కౌన్సెలర్ నిమ్మశెట్టి విజయ్ ఆధ్వర్యంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సెలర్ నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని, దీంతో అన్ని సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. అదేవిధంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావును గెలిపించుకోవడం కోసం కారు గుర్తుపై ఓటు వేసి ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. అలాగే మెనిఫెస్టోలో ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతీ పేదవాడికి అందాలంటే సిఎం కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రి చేసుకోవాలని, అది మనందరి బాధ్యతని



అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి.లాలు, షేక్ అన్వర్, లింగంపల్లి శంకర్, గద్దపాక నర్సయ్య, చిట్యాల మాసయ్య, నికిత, మైసయ్య, శ్రీనివాస్, భవానీ, తార, హరీష్, గణేష్, శివ తదితరులున్నారు.

## దుర్గామాత మండపంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ దంపతుల ప్రత్యేక పూజలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రెడ్డి కాలనీలో డి ఎక్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, నవ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితోపాటుగా రెడ్డి సంఘం నాయకులు ధోర్నాల సంజీవ రెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు బాగా పండి రైతాంగం సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు డిఎక్స్ యూత్ సభ్యులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడం పట్ల

**మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మహిళా నేతలు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మోర నిర్మల ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడం పట్ల మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కెటిఆర్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలనుకోరారు. ఈ సమావేశంలో ఎంపిపి పడిగెల మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతీ, సర్పంచ్ అంకారపు అనిత, ఎఎంసి డైరెక్టర్ సద్ద రోజా తదితరులు పాల్గొన్నారు.

## ఆబాద్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

**- నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాగుల రాములు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆబాద్ పార్టీ కరపత్రాన్ని నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాగుల రాములు ఆవిష్కరించి మాట్లాడారు. ఆబాద్ పార్టీ పేదల పక్షాన నిలుస్తూ పోరాడుతుందని పేర్కొన్నారు. తాడిత, పీడిత పేద ప్రజల కోసం ఆబాద్ పార్టీ పని చేస్తుందని ఆయన తెలిపారు. 119 నియోజక వర్గాల్లో ఆబాద్ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని అన్నారు. తెలంగాణ వచ్చిన పేద ప్రజలకు న్యాయం జరగడం లేదని అన్నారు. ఆబాద్ పార్టీని ఆదరిస్తే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీరటి సుధీర్, హసన్ షేక్, క్యారం రాకేష్, చింతకుంట సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతకు పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతకు బుధవారం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ దప్పుల అశోక్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లయ్య, నాయకులు బైరగోని రమేష్, గంద్ర లక్ష్మణ్ రావు, బొప్ప వెంకన్న తదితరులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

## మహాలక్ష్మి అవతారంలో దుర్గమాత


చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు బుధవారం మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు చిన్న మ్యాకల రాజమల్లయ్య కుంటవ్వ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు.

## దుబ్బాక రమేష్ ఇంటికి వెళ్లిన మంత్రి కెటిఆర్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్ ఇంటికి మంత్రి కెటిఆర్ వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి తేనీటి విందు స్వీకరించారు. అంతకు ముందు కరీంనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. మంత్రి కెటిఆర్ వెంట మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, నగర మేయర్ సునీల్ రావు, చల్లా హరి శంకర్, చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బీ ఫామ్ అందుకున్న చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు బుధవారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్నారు. తనను అభ్యర్థిగా ఎంపిక చేసి, బీ ఫామ్ ఇచ్చినందుకు సిఎం కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, వేములవాడలో గెలిచి తన గెలుపును బహుమతిగా అందిస్తానని చల్మెడ అన్నారు.

## పరామర్శ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజూలమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లోని వారి నివాసంలో వేములవాడ బిఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రుద్రంగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేగవంత్ తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి బాదనవేని రాజారాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాం సుందర్, కోడిగంటి శ్యాం తదితరులున్నారు.

## చెప్పిన మాటనే నిలబెట్టుకోలే... ఇక ఇచ్చిన హామీలు ఏం అమలు చేస్తరు

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగేలా రాజు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



ఎన్నికల్లో మద్యం, మందు పంచనని కెటిఆర్ మాట్లాడితే మంగళవారం ప్రజా ఆశీర్వాద సభ కోసం ప్రజలను ప్రలోభాలకు గురి చేసే పనులకు బిఆర్ఎస్ పార్టీ నేతలు పూనుకున్నారని మునిగల రాజు మండిపడ్డారు. ఈ మేరకు బస్వాపూర్ గ్రామంలో ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# చల్మెడ లక్ష్మి నరసింహ రావును రుద్రంగిలో భారీ మెజార్టీతో గెలిపించండి

## ఎంపిపి గంగం స్వరూప రాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపిపి గంగం స్వరూప రాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో నాయకులతో కలిసి వారు చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్ళి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్ ప్రభుత్వం సరికొత్త సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. బంగారు తెలంగాణ కోసం కష్టపడిన సిఎం కేసీఆర్ తోనే రాష్ట్రం మరింత



అభివృద్ధి చెందుతుందని అన్నారు. గోదావరి జలాలతో ఏడాదికి రెండు పంటలతో ఈ ప్రాంతం సుభిక్షం అవుతుందన్నారు. చేతి నిండా పని దొరుకుతుందని, గల్ఫ్ వలసలు తగ్గుతున్నాయన్నారు. కుల వృత్తుల పై ఆధారపడి జీవనం సాగించే ప్రజల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే కుల వృత్తులకు న్యాయం జరుగుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జమీల భేగం, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కొమురె శంకర్, కేసిరెడ్డి నర్స రెడ్డి, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, అంబటి గంగాధర్, మాడిశెట్టి ఆనందం, సతీష్, భూమక్క, నారాయణ, రవి, బాబా, ఉప్పులూటి గణేష్, లక్ష్మణ్, గంగారాజం, ప్రశాంత్, చంద్రయ్య, నర్సయ్య, రమేష్, నారాయణ, రాజేశం, గంగాధర్, గంగారెడ్డి, మోహన్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగి చేయ్యి పట్టుకున్నారు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు వివిధ కుల సంఘాల నాయకులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ,యంపీటీసీ బందారి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట యిస్తే తప్పదన్నారు. రానున్న ఎన్నికల్లో మానకొండూర్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,ఎల్లంపల్లి సంపత్ అశోక్‌పాష,బుడిగె సంపత్,గుంటిమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ కే మా మద్ధతు,గంగపుత్ర సంఘ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం

రుద్రంగి, ప్రభాత వార్త:

మా మద్దతు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కే అంటూ బుధవారం గంగపుత్ర సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గంగపుత్ర సంఘ సభ్యులు సమావేశం నిర్వహించి మా మద్దతు ఆది శ్రీనివాస్ కే అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మూడు సార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన ఆపద సంపదలో ఆది శ్రీనివాస్ మా వెంట ఉన్నాడని, వచ్చే ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ గెలుపుకు మా వంతు కృషి చేస్తామని, అసెంబ్లీకి పంపేవరకు నిద్రపోమని గంగపుత్రులు కరకండిగా తెల్పి చెప్పారు. ఈ విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం అయి వారు మాట్లాడుతూ... గంగపుత్ర సంఘ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి ఆది శ్రీనివాస్ కు మద్దతు తెలపడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా కుల సంఘాలు ఏకమై మన ఊరి బిడ్డ శ్రీనివాస్ కు మద్దతు తెలుపాలని కోరారు. బిఆర్ఎస్ 9 ఏండ్ల పాలన చూసి ప్రజలు విసుకు చెందారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో శ్రీనివాస్ గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తర్రె మనోహర్, ఒబిసి సెల్ మండల



అధ్యక్షులు గండి నారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, నాయకులు పల్లి గంగాధర్, ఎర్రం గంగ నర్సయ్య, గుగ్గిళ్ళ వెంకటేశం, ఇప్ప మహేష్, తర్రె లింగం, గడ్డం శ్రీనివాస్, ఎర్రం అరవింద్, పూదరి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై తహశీల్దార్ కి ఫిర్యాదు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం సర్వపూర్ శివారు గ్రామమైన కొత్తపల్లిలో గల సర్వే నెంబర్ 188/2 ప్రభుత్వ భూమి దాదాపు రెండు ఎకరాలను గ్రామానికి చెందిన కొందరు ఆక్రమణకు గురి చేస్తున్నారని గ్రామానికి చెందిన బూత్కూరి రమేష్, కొత్తూరు లచ్చయ్య, లంక దేవయ్య, కనకయ్య, మమత, నరేష్, రమణ తదితరులు బుధవారం మల్యాల తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. సదరు భూమిలో జెసిబి ఎక్స్‌కవేటర్ సహాయంతో చదును చేస్తూ ప్రభుత్వ భూమిని ఆక్రమణకు పాల్పడేందుకు యత్నిస్తున్నందున వెంటనే ఇట్టి పనులను నిలిపివేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో అట్టి భూమి ఆక్రమణకు గురికాకుండా హద్దులు నిర్ణయించి హద్దు బోర్డులను ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు.

## వాగేశ్వరీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డా.గంగ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు,అధ్యాపకులు రంగు రంగుల పూలు తీసుకవచ్చి,తంగేడు,గునుక,పట్టుకుచ్చులతో పాటుగా బంతి,చామంతి పూలతో బతుకమ్మలను పేర్చి ఉయ్యాల పాటలు పాడుతూ వాటికి అనుగుణంగా డ్యాన్స్ లు చేస్తూ మహిళలు అందరూ సంతోషంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ డి.శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు సి.హెచ్ ప్రకాష్ రెడ్డి,వినోద్,ప్రిన్సిపాల్ శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహాత్మనగర్‌లోని దుర్గామాత అమ్మవారిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు.శ్రీదేవి యువసేనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,నాయకకులు నాయిని వెంకట్ రెడ్డి,దేవియువసేనా నాయకులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.రేణికుంటలో కుంకుమ అర్చన..దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రేణికుంట గ్రామంలో బుధవారం కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు అమ్మవారిని దర్శించుకొన్న కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎలుక అనితా అంజనేయులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు..

## బిఆర్ఎస్ పార్టీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలి

మల్యాల, ప్రభాత వార్త:

జరగబోయే శాసన సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా విజయం సాధించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ కోరారు. బుధవారం మల్యాల మండలం మానాలలో జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాలలో కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల టిఆర్ఎస్ పార్టీకి ఎంతో ఆదరణ ఉందని, ఎన్నికలలో కలిసికట్టుగా అభ్యర్థి గెలుపునకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సిట్టింగ్ ఎమ్మెల్యే రవి శంకర్, మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ సాగర రావు తో పాటు మండలంలోని అధికార పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# బిసి సామాజిక వర్గం నుంచి తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

## - సామాన్యులకు సైతం ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్న బిజెపి



*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

బిసి సామాజిక వర్గం నుంచి పెద్దపల్లి బిజెపి అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించాలని స్వచ్ఛంద సంస్థ నాయకుడు, బిజెపి రాష్ట్ర నాయకుడు ఏగోలపు సదయ్య గౌడ్ బిజెపి అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో నియోజక వర్గంలో చందన బౌరీ, హిమాచల్ ప్రదేశ్‌లో చాయ్ వాలాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఘనత బిజెపి పార్టీదని, అదేవిధంగా పెద్దపల్లి నియోజక వర్గంలో గత 19 సంవత్సరాల నుంచి చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి తనకు బిజెపి పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని సామాజిక కార్యకర్త ఏగోలపు సదయ్య గౌడ్ కోరారు. 2004 సంవత్సరం నుంచి పెద్దపల్లి నియోజక వర్గంలో ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అన్నారు. ఆదపలో ఉన్న వారిని ఆదుకుంటూ ఎన్నో నిరుపేద కుటుంబాలను అక్కున చేరుకుంటూ ఆర్థిక సహాయ, సహకారాలు అందజేస్తూ చదువుకునే పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ అందజేస్తూ, యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా వారికి అసరమైన క్రీడా కిట్లు అందజేస్తూ క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ, నిరుపేద అమ్మాయిల పెళ్ళిళ్లకు మేనమామల తనవంతు సహాయం అందజేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని, కరోనా కష్ట కాలంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సేవలు అందించిన 817 మంది ఎఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్‌కుమార్, ముస్కు విజయ్, శ్రీకాంత్, వీరగోని కిరణ్, కుదురు రంజిత్, పెండ్లి అజయ్, మంద అన్వేష్, ఇల్లందుల అంజి, గౌడ సంఘం నాయకులు బాలసాని శ్రీనివాస్, తాళ్ల తిరుపతి, పుల్ల శ్రీనివాస్, బాలసాని సదయ్య, కెక్కర్ల రాజు, పూరెళ్ల మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్దే సిఎం కెసిఆర్ లక్ష్యం

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ మానిఫెస్టో దేశంలో ఎన్నడూ ఏ పార్టీలు అమలు చేయలేదని అన్నారు.90 లక్షల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి భీమా కెసిఆర్ ధీమా చాలా గొప్ప పథకమన్నారు.రాష్ట్రంలో 44 లక్షల మంది రైతులకు భీమా,1 లక్ష మంది రైతులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు 5 వేల కోట్లపైన లబ్ధి పొందారన్నారు.రైతులకు ప్రతి సంవత్సరం 4 వేల కోట్లతో ప్రీమియం చెల్లిస్తున్నామన్నారు.ప్రతి కుటుంబానికి భీమా అనేది రైతులతో పాటు ప్రతి వర్గానికి గల్ఫ్ కార్మికులకు,ఇతర పనులు చేసుకునే వారికి,కౌలు రైతులకు ఇది ఉపయోగంగా ఉంటుందని అన్నారు.94 లక్షల కు టుంబాలకు ఉప యో గమన్నారు.ప్రతి ఇంటికి సన్నబియ్యం రేషన్ అనేది గొప్ప వి ష య మ న్నారు.24 వేల పాఠశాలలో 1008 గు రుకుల పాఠశాలలో సైతం సన్నబియ్యం ఇస్తున్న సర్కార్ తెలంగాణ సర్కార్ అని అన్నారు.దివ్యాంగులకు 4 వేలు,ఆసరా నేడు 2016 ఉండగా ప్రతి సంవత్సరం 500 పెంచుతూ ఆసరా పెన్షన్ వారికి 5 వేలు ,దివ్యాంగులకు 6 వేల పెన్షన్ వరకు పెంచుతామన్నారు.రైతులకు పెట్టుబడి ఇచ్చిన పథకం రైతుబంధు దేశంలో ఎక్కడా లేదన్నారు.సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు 3 వేల పెన్షన్,400 లకే సిలిండర్,మహిళ సంఘాల బలోపేతానికి సంఘ భవనాలు,మైనార్టీలకు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు కేటాయింపు,ఉమ్మడి రాష్ట్రంలో 904 కోట్లు నిధులు కేటాయిస్తే రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 12 వేల కోట్ల నిధులు కేటాయించిన ఘనత కెసిఆర్‌దేనన్నారు.జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే పకడ్బంధీ మెనిఫెస్టో తెలంగాణది,గతంలో ఉమ్మడి రాష్ట్రంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇంత పెద్ద మొత్తంలో రాలేవని అన్నారు.ఈ సమావేశంల పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సీనియర్ నాయకులు దావ సురేష్,సమిండ్ల శ్రీనివాస్,చెట్‌పల్లి సుధా s ర్,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో వేడుకగా అట్టహాసంగా

## ఆల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*




ప్రకృతి పులకించే,ఆదరించే పండుగ బతుకమ్మ పండుగ అని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేంధర్‌రెడ్డి స్థానిక పూరానిపేట్‌లో గల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల ,ఓల్డ్ బస్టాండ్‌లో గల ఆల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో వైభవోపేతంగా పండుగ వాతావరణం మైమరిపించే విధంగా నిర్వహించినటువంటి చిట్టి బతుకమ్మ ఉత్సవ్ వేడుకలను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు శాస్త్రోక్తంగా కళాశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీదుర్గా మాత విగ్రహానికి పూలమాల వేసి పూజ కార్యక్రమాలను నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన పండుగ బతుకమ్మ పండుగ అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని,ఉత్తమంగా వ్యవహరించాలని చెప్పారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వంటి మా చిట్టి బతుకమ్మ బంగారు బతుకమ్మ చిట్టి బతుకమ్మ వచ్చిందమ్మా చూడమ్మా దసరా మహోత్సవ ప్రారంభం ఆరంభం నాటి శమీ పూజ వాహనపూజ,రావణాసురుని వద కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు.సుమారు 150 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను విచ్చేసి కళాశాలలో పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు.అదేవిధంగా సుమారు 200 పైగా విద్యార్థినులు వివిధ రూపాలలో తయారుచేసి వారి ఆనందాన్ని కోలాటం ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్,అధ్యాపకులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు

*కొండమల్లేపల్లి 18 ప్రభాతవార్త*

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని బుధవారం దుర్గామాత లక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా రామాలయం, వాసవి మాత ఆలయాల్లో త్రీస్టార్ పేపర్ ప్లేట్స్ కంపెనీ ఎదుట, బిసి కాలనీ, దుర్గానగర్, పాతూరులో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల ఎదుట ఆయా కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చందా ధనుంజయ, గౌరు వెంకటేశ్వర్లు, వరికుప్పల శేఖర్, లక్ష్మినారాయణ, శంకర్, కామిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# ఘనంగా ముద్దు రామకృష్ణయ్య 116వ జయంతోత్సవ వేడుకలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



స్వర్గీయ ముద్దు రామకృష్ణయ్య 116వ జయంతి సందర్భంగా జగిత్యాలలోని ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవా సదన్ ప్రధాన కార్యదర్శి సూరజ్ శివశంకర్ ఆద్వర్యంలో స్థానిక వైశ్యభవన్‌లో బుధవారం జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో పలువురు శిష్యులు పాల్గొని,రామ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు శిష్యులు మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం విద్యాబుద్ధులు నేర్పిన గురువులదేనని,విద్యార్దుల జీవితాలలో వెలుగులు నింపేది గురువు లేనని,ఉపాధ్యాయులు అందించిన విజ్ఞానంతోనే ఉన్నతస్థాయిలోకి ఎదగటానికి దోహదపడిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎలిమెల్ల సత్తయ్య,ఎర్ర తిరుపతి,అయ్యవారి లక్ష్మినారాయణ,పెద్ది ఆనందం,బాల గంగాధర్,దేవరశెట్టి జనార్ధన్,ఊటూరి నీలకంఠం,గౌరిశంకర్,దువ్వాసి శ్రీహరి,డిండిగాల ప్రభాకర్,కారంగుల లక్ష్మణ్,తాటిపల్లి ఆనందం,ఆవారి కైలాసం,అలిశెట్టి ఈశ్వరయ్య,కస్తూరి కిషన్,వైని లచ్చున్న,కప్పల చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుల ప్రచారం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



సిరిసిల్ల నియోజకవర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి కటకం మృత్యుంజయంను గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండల ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షులు గోపగారి లక్ష్మినారాయణగౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షులు మేకల కమలాకర్‌తో కలిసి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని లింగన్నపేట, మల్లారెడ్డిపేట గ్రామాలలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. సింహం గుర్తుకు ఓటువేసి పార్టీ అభ్యర్థి మృత్యుంజయను భారి మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికలలో ఇచ్చిన హామీలు నేటివరకు నేరవేర్చక ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుకు వస్తున్నారని గతంలో ఇచ్చిన హామీల మాటను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని అనుకున్నారు కాని, వారి కుటుంభానికి మాత్రం పదువులు వచ్చాయని ఎద్దేవ చేశారు. సింహం గుర్తుకు ఓటేసి భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కుర్ల దేవరాజు, ప్రకాష్‌గౌడ్, నల్ల రాజకుమార్, గుడికాడి బాలయ్య, శంకరయ్యలతో పాలు పలువురు పాల్గొన్నారు.


# సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ప్రారంభించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ రూం నెంబర్ 101లో ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించి మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన మానిటరింగ్ చేసే అన్ని బృందాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో సి విజిల్ సెల్, 1950 టోల్ ఫ్రీ, 24గంటల కాల్ సెంటర్, జిపిఎస్ మానిటరింగ్ సెల్, సువిధ మానిటరింగ్ సెల్, ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని కలెక్టర్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జికి సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు, ఉల్లంఘనలపై వచ్చే ప్రతి ఫిర్యాదుకు వెంటనే స్పందించాలని, సంబంధిత బృందాలకు సమాచారం అందించాలని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. మీడియా సెంటర్‌లో మానిటరింగ్ కోసం వెంటనే పూర్తి సదుపాయాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎఓను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు అయిన సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి బి.శ్రీనివాస్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మేరాజ్ మహమూద్, డిపిఆర్ఓ ఎండి.అయూబ్ ఖాన్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ అధికారి ఎస్.శ్రీధర్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి నరహరి అజ్మీర, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, పబ్లిసిటీ అసిస్టెంట్ బి.జగన్, సంబంధిత అధికారులున్నారు.

# డిడిజి ఎలక్ట్రికల్ వీడియో కాన్ఫరెన్స్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య ఆధ్వర్యంలో సింగరేణి భవన్ నుంచి బుధవారం దన్‌బాద్ డిడిజి ఎలక్ట్రికల్ అజయ్ సింగ్ హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ ఎలక్ట్రికల్ అథారిటీ రెగ్యులేషన్ (సిఇఎఆర్) 2023పై అన్ని ఏరియాల రక్షణ, ఇఅండ్ఎం ఓపెన్‌కాస్ట్, భూగర్భ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కూలంకషంగా చర్చించారు. సమావేశంలో ఆర్జీ 2 నుంచి ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, ప్రాజెక్ట్ ఇంజనీర్ జివి.రాజాజీ, ఎస్ఇ ఓసిపి 3 ఎ.విజయ్‌కుమార్, ఎస్ఇ వర్క్‌షాప్ ఎవి.రాంరెడ్డి, ఎస్ఇ ఓసిపి 3 వెంకట్రావ్, ఎస్ఇ ఓసిపి 3 ఎస్.వేణుగోపాల్, ఎస్ఇ వకీలుపల్లి చంద్రశేఖర్ తదితరులున్నారు.

# గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను,ఆసుపత్రుల్లోని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి ఐడివోసి కాన్ఫరెన్స్ హాల్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలు జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో నిరంతరం పర్యవేక్షణ,నిఘా పెంచి ఫాం ఎఫ్ ఆడిట్ జరిపించాలని తెలిపారు.గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ఉల్లఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.అలాగే గర్భిణీల వివరాలను ఖచ్చితంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని,ఈ రికార్డులను జిల్లా వైద్యాధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు.కొత్త స్కానింగ్ సెంటర్లకు అనుమతి ఇచ్చే ముందు సంబంధిత ప్రమాణాలను పూర్తిగా తనిఖీ చేసి జిల్లా కమిటీ దృష్టికి తేవాలని,అదే విధంగా పాత ఆసుపత్రుల లైసెన్సులను రెన్యూవల్ చేసే క్రమంలో వారు చట్ట రీత్యా చట్టానికి అనుగుణంగా ఆసుపత్రి నడుపుతున్న ఎడల మాత్రమే అనుమతులు మంజూరు చేయాలని, గడిచిన కాలంలో వారి ప్రవర్తనను బట్టి రెన్యూవల్స్ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా జెడ్జి జి.నీలిమ మాట్లాడుతూ ప్రభుత్వ పరిదిలో ఉన్న స్కానింగ్ సెంటర్లు పకడ్బంధీగా నిర్వహించినట్లయితే ప్రైవేట్ ఆసుపత్రుల్లో స్కానింగ్‌లు వాటంతట అవే తగ్గిపోతాయని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్కానింగ్ సౌకర్యాలను మరింత మెరుగు పరిచి గర్భిణీలు అందరూ ప్రభుత్వ స్కానింగ్ సెంటర్‌లోనే స్కానింగ్ చేయించుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, గర్భిణీలకు మర్యాద, స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందుతున్న సేవలను తెలంగాణ డయాగ్నోస్టిక్స్, రేడియాలజి, మెమోగ్రఫీ మొదలగు ఉచిత పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ,జిల్లాలోని కోర్టుల ఆవరణలో హెల్త్ క్యాంపులు నిర్వహించినట్లయితే అధికారుల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలపై అవగాహన కలిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత మెరుగు పరుచుకోవాలని,గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.శ్రీధర్,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎండి సమియోద్దిన్,డాక్టర్ ఎ.శ్రీనివాస్,జగిత్యాల కోరుట్ల,మెట్‌పల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీలు డాక్టర్ అజయ్‌రెడ్డి,డాక్టర్ జగదీశ్వర్,డాక్టర్ ఆనంద్‌బాబు,జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అధికారి స్వామి,డెమో తులసి రమణ పాల్గొన్నారు.

# పకడ్బందీగా టిఎస్‌పిఎస్‌సి అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పకడ్బందీగా టిఎస్‌పిఎస్‌సి అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో టిఎస్‌పిఎస్‌సి నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష అక్టోబర్ 18, అక్టోబర్ 19 వరకు కంప్యూటర్ బేస్డ్ నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, మొదటి రోజు ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి తహశీల్దార్ రాజ్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ రాముడు తదితరులున్నారు.

# కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న గంగుల కమలాకర్

**- వరుసగా మూడోసారి కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్**

**- తనపై నమ్మంతో అవకాశం కల్పించిన కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపిన గంగుల**



**కరీం నగర్ టౌన్,ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్‌లో మంత్రి గంగుల కమలాకర్ బీ ఫామ్ అందుకున్నారు. వరుసగా కరీంనగర్ నుండి మూడు పర్యాయాలు హ్యాట్రిక్ విజయాలు సాధించిన గంగుల మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పార్టీ బీ పామ్ అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కరీంనగర్ నుండి పోటికి అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతు ప్రతిపక్షాలకు అందనంత దూరంలో నిలవడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన మార్కుతో రాష్ట్రంలో ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దిన గంగుల గెలుపు భారీ మెజార్టీతో ఉంటుందని ప్రజలు అంటున్నారు.

# ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి**




**కరీంనగర్ ప్రభాతవార్త** రాబోయే ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించుకోవడంలో భాగంగా సంబంధిత అధికారులు వారి విధులను గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సెక్టోరల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొన్నారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలు తీసుకోవాలని, ప్రతి సెక్టోరల్ అధికారి ప్రతి పోలింగ్ స్టేషన్ పరిశీలించి అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఈవిఎంలపై అవగాహన కలిగి ఉండాలని, పీఓలు విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు, పోలింగ్ తరువాత సమర్పించే నివేదికలపై, ఈవిఎం పనిచేసే విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు, టాయిలెట్లు మొదలగు వసతులను సమకూర్చుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవైన సంఘటనలు జరిగినట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈవిఎం మిషన్‌లను అధికారులు వారికి కేటాయించిన వాహనాలలో తీసుకువెళ్లాలని, అనుమతి లేని ప్రైవేటు వాహనాలలో తరలించరాదని తెలిపారు. పోలింగ్ రోజు ఈవిఎంలో ఎవైన సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. డిఆర్ఓ పవన్‌కుమార్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, పిడి మెప్మా రవీందర్, పరిశ్రమల శాఖ అధికారి నవీన్, సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.

# పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలో అధికారలు పకడ్బందిగా తనీఖిలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సహాయ వ్యయ పరిశీలకులు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అకౌంటింగ్ బృందాలకు దిశా నిర్దేశాం చేశారు.ఈ సందర్భంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.సెలువు దినాల్లో కూడా నిఘా పెంచాలన్నారు.సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు.ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు.చెక్ పోస్టుల వద్ద పకడ్బందిగా తనిఖీలు నిర్వహించాలని స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతి వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని,వాహనాల తనిఖీ జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారినికి సంబందించిన రికార్డు సమాచారాన్ని నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారులు రోజువారిగా పంపించాలని తెలిపారు.జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు.రాత్రి సమయల్లో పలు జాగ్రతలతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్ ఉపేందర్, జిల్లా అడిట్ అధికారి స్వప్న,డిప్యూటి రిజిస్ట్రార్ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

